స్థాపితము 1926 రిజిస్టరునెం. ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 294 :: :: హైదరాబాద్ శనివారం 11-11-1961 :: : 4 పేజీలు 7 నయాపైసలు

101562

మద్యంపై విధించే అక్బ్రాయి పన్ను

న్యూఢిల్లీ, నవం 10

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధులలోనికి తెచ్చి విక్రయించే కల్లుపై అక్బ్రాయి పన్ను ఏవిధంగా విధించాలో రాష్ట్ర ప్రభుత్వం నేడు నిర్ణయించింది. అబ్కారీ కాంట్రాక్టర్లు ఇంట నగరాలలోనికి తెచ్చే కల్లుపై కుండ ఖరీదు రు. 1 చొప్పున లెక్కకట్టి అక్బ్రాయి పన్ను వసూలు చేయాలని ఇప్పటికివరకు వసూలు చేయబడిన అక్బ్రాయిపన్ను ఈ లెక్కన అధికంగా ఉండేపక్షంలో ముందు తీసుకొని వచ్చే కల్లుపై వసూలు చేసే అక్బ్రాయి పన్ను క్రింద జమ కట్టుకోవాలని గూడా నిర్ణయించబడింది.

బాలలకు గరపాల్సిన విద్య

హైద్రాబాదు, నవంబర్ 10

జాతీయ సమైక్యతను సాధించదలుస్తున్న మనం పూర్తి భారతం ఒకటేనన్న దృష్టితో ముందుతరాల వారికి విద్యను బోధించాలని ముఖ్యమంత్రి శ్రీడి. సంజీవయ్య నేడు సలహా ఇచ్చారు.

నేడు వీరు సిటీ కళాశాలలో ఏర్పరచిన బాలసాహిత్య పరిదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ భవిష్యత్ భారత నిర్మాతలగు పిల్లలకు సరైన ప్రాతిపదికపై విద్యను గరపాలన్నారు. ఈ పుస్తక పరిదర్శనను బాల సాహిత్య రచనాలయ డైరెక్టర్ డాక్టర్ జి. వి. సీతాపతి ఏర్పాటు చేశారు.

రాజకీయ పార్టీలకు ఉదాత్తమైన ప్రవర్తనా నిబంధనావళి

అజ్ఞాయిషీకాంగ్రెస్ దీ, త్యాగాలు లీగువి

విసిగివేసారి తుదకు విడిపోయామని రాజీనామా ప్రకటనలో కోయా వివరణ

తిరువేంద్రం, నవం 10

కేరళరాష్ట్ర ముస్లింలీగు పిలుపుననుసరించి స్పీకర్ పదవికి సి. హెచ్. మహ్మదు కోయా నేటి ఉదయం రాజీనామా నిచ్చారు మతవాదపక్షాలపై ఇటీవల కాంగ్రెసు కావించిన ప్రకటనలు ముస్లిం లీగుకు బాధాకరంగా తోచి ఉండవచ్చుననీ అందువలన కేరళ లీగు నిర్ణయం తమకాళ్ళచ్యుతకాందనీ కాంగ్రెసు హైకమాండు ప్రతినిధి ఒకరు ఢిల్లీలో వ్యాఖ్యానించారు. కేరళ ముఖ్యమంత్రి పట్టం తానుపిళ్లై కలిసిఉన్నవారు విడిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

కాంగ్రెసు హైకమాండు ప్రతినిధి కేరళ ముస్లింలీగ్ సంయుక్త పక్షము నుండి విడిపోవడంవల్ల మిశ్రమ మంత్రివర్గం సుస్థిరతకు లోపంరాదని అన్నారుకూడా. రాజకీయ స్థాయిలో మతతత్వాన్ని ఎదుర్కొడానికి కాంగ్రెసు దృఢ నిశ్చయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

నాయర్ సర్వీస్ సొసైటి నాయకుడు మన్నాత్ పద్మనాభన్ ప్రస్తుత పరిస్థితుల్లో లీగ్ విడిపోవడం చాలా దురదృష్టకర పరిణామమనీ రాష్ట్రానికి ఇందువల్లసమస్యలెక్కువపుతాయనీ అభిప్రాయం వెల్లడించారు.

కోయా ప్రకటన

మహ్మద్ కోయా నేడు తనరాజీనామా అనంతరం ఒక ప్రకటనచేస్తూ కేరళలో మూడు పార్టీల పొత్తు ఎంతగా కొనసాగించడానికి ముస్లిం లీగ్ ప్రయత్నించినప్పటికీ కాంగ్రెసు "పైలాట్"లు తమ వాటాలోనంపట్టు బట్టి కూర్చోవడం మానలేదనీ కేరళ కమ్యూనిస్టులు అల్బ్రా కమ్యూనిస్టులు తారికి తమవారిని వదిలివేసి ముస్లిం లీగ్ రాజకీయ దాస్యానికి దిగితే తప్ప కాంగ్రెసుకు తృప్తి లేదల్లే ఉందనీ అన్నాడు. ముస్లింలీగ్ మత పాలికతను రెచ్చగొట్టడం ఎన్నడూ జరుపలేదనీ మత సమైక్యతకే పనిచేసిందనీ ఇకముందు కూడా చేస్తుందనీ కోయా అన్నాడు. అసెంబ్లీలో ముస్లింలీగ్ ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి నిర్మాణాత్మకంగా సహకరిస్తుందని ఆయన చెప్పాడు 1957 మండి కూడా కాంగ్రెసు అజ్ఞాయిషీ చేయడము ముస్లింలీగ్ త్యాగాలు చేయడం జరుగుతున్నదన్నాడు. కాంగ్రెసు ఇప్పుడు ఎన్నికల్లో ముస్లింలీగ్‌ను వ్యతిరేకించడానికి నిర్ణయించి కాంగ్రెసు, పి.ఎస్, పి. మైత్రికి అదొక షరతుగా పేర్కొన్నదనీ కె.పి.సి.సి. అధ్యక్షుని ప్రసంగాలు పరిస్థితిని మరింత దిగజార్చాయనీ ముస్లింలీగ్ ప్రభుత్వములో లేదని కూడా ఆతడు మర్యాదదవిడిచి ప్రకటించాడనీ కోయా పేర్కొన్నాడు. పి. ఎస్. పి. కూడా కాంగ్రెసుతోసీట్లుపంచుకోడానికిముస్లింలీగ్‌ను అణచడానికి ప్రయత్నించడంవల్ల దానిద్వారా కూడా లాభములేదని ముస్లింలీగ్ భావించినట్లు కోయా తెలిపాడు. అప్పటికి ముస్లింలీగ్‌ను వ్యతిరేకించే స్థానాల్లోనే పి.ఎస్ పి.ని వ్యతిరేకిస్తామనీ లీగ్‌ను బలపరిస్తే పి. ఎస్. పి. ని బలపరుస్తామనీ లీగ్ పేర్కొన్నదని కోయా ప్రస్తావించాడు.

నిజంగాచూస్తే కాంగ్రెసే మత పక్షాల ఫెడరేషన్‌లాగా ఉందనీ కాంగ్రెసు విధానాలు ఎవరు నిర్ణయిస్తున్నారో కాంగ్రెసు ఎవరినుండి స్ఫూర్తి గ్రహిస్తున్నదో మాకు తెలుసు అని కూడా కోయా పేర్కొన్నాడు. కాంగ్రెసు పి. ఎస్. పి, కలయికకు ఎంతో తోడ్పడినముస్లింలీగ్ ఎన్నికల్లో మారు మాటాడకుండా సహాయపడి ఉమ్మడి పక్షాన్ని గెలిపించిన పిమ్మట కాంగ్రెసువారు ప్రభుత్వంలో లీగ్‌కు స్థానం ఇవ్వమనీ స్పీకర్ పదవిఇస్తామనీ అన్నారు. సీతీసాహెబ్ మృతి వల్ల విషమపరిస్థితి ఏర్పడింది. ఈసారి ముస్లింలీగర్ స్పీకర్‌గా ఎన్నికకావడానికై ఆతడు లీగ్‌నుండి వెలికిరావాలన్నారు. అదీచేశాం. ఎప్పటికప్పుడు నిర్ణయాలు కాంగ్రెసు చేస్తుంటే త్యాగాలు లీగ్ చేస్తున్నది. ఇక విసిగిపోయి విడిపోయామని కోయా వివరించాడు.

ముఖ్యమంత్రిశ్రీ తానుపిళ్లై వ్యాఖ్య

మహ్మద్ కోయా రాజీనామాను గురించి వ్యాఖ్యానిస్తూ ఇది దురదృష్టకర పరిణామమని కేరళ పి ఎస్.పి. ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్లై విలేఖరులతో అన్నారు. కేరళ వ్యవస్థ దీనివల్ల మారుతుందా అన్న ప్రశ్నకాయన దీనితోనే మార్పురావాలా మార్పునకు చాలా అవకాశాలున్నాయని అన్నారు. స్పీకర్ రాజీనామా ఇచ్చినంత మాత్రాన అనుకున్న ప్రకారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభము కావడంలో విప్రతిపత్తి ఉండ న్నారు.

గృహాలంకరణకు రంగురంగుల కోడిగుడ్లు

బాన్, నవంబర్ 10

జర్మనీలో చాలా హోట్ల గృహాలంకరణకు పువ్వుల కుండీలు పెట్టుకోవడము పాత ఫేషన్ అయిపోతోంది. రంగు రంగుల కోడిగుడ్లని వాటిస్థానే అలంకరిస్తున్నారు. జర్మన్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హెచ్రే, కోళ్ళు, నీలి వి ఆకుపచ్చని కొత్తరకము గ్రుడ్లు పెట్టే ప్రక్రియ కనిపెట్టాడు. ఇతడు దక్షిణ అమెరికా పర్యటించినప్పుడు అక్కడ "అరట్ కేనియన్" రకం కోళ్ళు నీలిగ్రుడ్లు పెట్టడము చూశాడు. ఆకోళ్ళని తెచ్చి,వాటిని జర్మన్ కోళ్ళతో కలిపితే, వాటికి కలిగిన సంతానం, ఆకుపచ్చగుడ్లు పెట్టడము ప్రారంభించాయి. ఈ రంగు రంగుల గుడ్లని ఇప్పుడు చాలా మంది అలంకరణకు ఉపయోగిస్తున్నారు.

విదేశీ మారక ద్రవ్యపు కంట్రోళ్ల ఉల్లంఘన

న్యూఢిల్లీ, నవంబర్ 10

విదేశీ మారకద్రవ్య క్రమబద్ధవు చట్టంక్రింద 45 నేరాల విషయమై 1961 అక్టోబరుమాసంలో ఆర్థిక మంత్రిత్వశాఖకుచెందిన అమలు విభాగం డైరెక్టరు తీర్పుచెప్పారు,

సంస్థలు, కంపెనీల యజమానులు భాగస్వాములు వాటి డైరెక్టరు, వాటికిచెందిన ఇతరులతోసహా వివిధ నేరస్తులపై మొత్తం రు, 32,926లు జరిమానావిధించారు.

అకాలీకార్యవర్గ సభ్యుల్లో విభేదాలు

తారాసింగ్‌పై విశ్వాసం సన్నగిల్లినట్లు అతివాద వర్గం ఆరోపణ

అమృత్‌సర్, నవంబరు 10

సిక్కుల కష్టనిష్ఠురాల్ని విచారించేందుకు భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్‌లోని సభ్యులు సంప్రదింపులు జరిపినవారికి మధ్యవర్తులకు, తారాసింగ్‌కు తెలుపబడినవారు కారు అని నిన్న శిరోమణి అకాలీదళ కార్యవర్గం ఐదుగంటలు సమావేశమై ఆరోపించింది.

పంజాబీసూబా నిర్మాణ లక్ష్యంతో మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశదీక్షపూని ఉండగా ఆప్రధానసమస్యను యీ కమిషన్ విచారణాంశాల్లో స్పష్టపరచకపోవడంపట్లవిచారంవ్యక్తం చేస్తూ కూడా తీర్మానించబడింది.

పంజాబ్ కమిషన్‌తో అకాలీదళ్ సహకరించేందుకు అనువుగా పరస్పరం అంగీకరింపబడిన వ్యక్తుల్ని కమిషన్‌లో ఏర్పాటుచేస్తూ పంజాబీసూబా సమస్యను విచారణాంశంగా స్పష్టపరుస్తూ సవరించాల్సిందిగా కూడా అకాలీ కార్యవర్గం కోరింది.

ఈ సమావేశానికి తారాసింగ్ అధ్యక్షత వహించాడు. సమావేశంలో చాలా తీవ్రస్థాయిలో చర్చలు జరిగాయి. 21 మందికి 18 మంది హాజరయ్యారు. సంత్ ఫతేసింగ్ హాజరు కాలేదు.

చర్చల సందర్భంగా అతివాద వర్గ నాయకుడు హరచరణ్ సింగ్ లుంబాయిరాకు మాస్టర్ తారాసింగ్‌కుమధ్య చాలాసేపు వాగ్వాదం జరిగింది.సమావేశాన్ని అదుపులో ఉంచడానికి తారాసిగ్ ఎంతో శ్రమించాల్సి వచ్చింది కూడా.

అకాలీ అభ్యర్థుల ఎంపిక సమస్య పరిశీలనకు వచ్చినప్పుడు అభ్యర్థుల ఎంపిక బాధ్యత వహించవలసిఉన్న ఎన్నికలబోర్డు ఏర్పాటునకు మాస్టర్ తారాసింగ్‌కు అధికారం ఇచ్చే ప్రతిపాదనపై అభిప్రాయభేదాలుపెరిగాయి. ఈ సందర్భంలో లక్ష్యం సాధించబడకుండానే ప్రాయోపవేశాన్ని విరమించిన తారాసింగ్‌ను అతివాదవర్గం విమర్శించింది. పైగాతారాసింగ్ లోనికుక్కుజాతికి విశ్వాసం పోయిందని కూడా యీ అతివాద వర్గం పేర్కొన్నది. తారాసింగ్‌కు అధికారాలు ఇవ్వాలన్న తీర్మానానికి అనుకూలంగా 13 మంది ఓటుచేయగా ఆరుగురు వ్యతిరేకించారు.

ఉత్తర రొడేషియా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్

నడోలా, నవంబర్ 10

ఉత్తర రొడేషియా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ శాఖాలికి అధ్యక్షులు లారెన్స్ కాటిలుంగు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈప్రమాదంలో చిక్కుకొని గాయపడిన మరో ఐదుగురిలో ఇద్దరు చనిపోయారు.

తీర్పు విని జారుకున్న నేరస్తులు

ఫ్రెండ్స్ యూనియన్ సోషల్ క్లబ్ కేసు ఉదంతం

హైద్రాబాద్, నవం 10

ఫ్రెండ్స్ యూనియన్ సోషల్ క్లబ్ జూదపు కేసు వ్యవహారంలో నిన్న సికింద్రాబాద్ 6వ సిటీ మేజస్ట్రేట్ శ్రీ శేషారెడ్డి తీర్పునివ్వగానే క్లబ్ కార్యదర్శి ఆదంసైత్‌తో సహా మొత్తం 88 గురునేరస్తులూ కోర్టునుండి మాయమైనారు. వెంటనే కోర్టువారు వారందరి అరెస్టుకూ వారంట్లిచ్చారు.

సాయంత్రానికి పోలీసులుముగ్గుని చేజిక్కించుకోగలిగారు.

తీర్పు ఫలితంగా నిన్న సికింద్రాబాదులోని ఆరు క్లబ్బులు మూసివేయబడ్డాయి.

ఇటువంటి జూదపుక్లబ్బులే హైద్రాబాదులో డజను వరకూ ఉన్నాయని తెలుస్తున్నది. (ఎ ఎన్.ఎస్)

హైకమాండు వద్దకు హరిజనుల రాయబారం

త్వరలో శ్రీవేముల కూర్మయ్య నాయకత్వాన

హైద్రాబాద్, నవం 10

మాజీమంత్రి శ్రీవేములకూర్మయ్య త్వరలో కాంగ్రెసు హైకమాండు వద్దకు ఒక రాయబారాన్ని నిర్వహించగలరని తెలుస్తున్నది.

కాంగ్రెసు టికెట్లవ్వడంలో హరిజనులపట్ల చూపబడిన విచక్షణనుగురించి తమ కష్టనిష్ఠురాల్ని గురించి తెలుపడానికి శ్రీకూర్మయ్య నాయకత్వాన శ్రీ రాజేశ్వరరావు, శ్రీ నాగప్ప, శ్రీ కె. హెచ్. కృష్ణమూర్తి, శ్రీ అర్జునకుమార్‌లు ఢిల్లీ వెళ్తారట.

మహిళల సమావేశం

నిన్న శ్రీమతి శాంతాబాయి (ఎం. ఎల్. ఏ) ఇంట శ్రీమతి పాజహాన్ బేగం (ఎం ఎల్.ఏ, అధ్యక్షతన శాసనసభ్యురాండ్రు, మాజీ ఎం.ఎల్.ఏలు, మహిళా కార్యకర్తల సమావేశం జరిగి రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకై మహిళలకు 16 శాతం స్థానాలు కేటాయించాలని కాంగ్రెసు హైకమాండుకు అపీలు చేయడానికి నిర్ణయించబడింది. తెలంగాణ జిల్లాల పర్యటనకు రానున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డితో మహిళలకు గడ్డు సీట్లు కాకుండా తేలిక స్థానాలు కేటాయించే విషయం, కేటాయించవలసిన స్థానాలసంఖ్య విషయం కూడా చర్చించాలని నిర్ణయించబడింది. (ఎ.ఎన్.ఎస్)

అమెరికన్ నౌకా విమానానికి ప్రమాదం

ఐదుగురి మృతి

మెక్‌మర్డోసౌండ్, నవం 10

అమెరికన్ నౌకా విమానము ఒకటి అంటార్కిటిక్‌లో మిర్నేవద్ద గల సోవియట్ స్థావరాన్ని చూచి అమెరికా స్థావరానికి తిరిగివస్తుండగా ప్రమాదానికిగురై ఐదుగురు చనిపోయారు. వారిలో ప్రఖ్యాత అమెరికన్ భూభౌతిక శాస్త్రవేత్త డాక్టరు ఎడ్వర్డుధీల్ కలడు. ఈవిమానములో గల మరో నలుగురి జాడ తెలియరాలేదు.

గోవా పరిస్థితి

బెల్గాం, నవంబర్ 10

గోవా తదితర పోర్చుగీస్ లంకలలో జాతీయవాదులు త్రొత్తగా ఏమైనా తిరుగుబాటుచర్యలు ప్రారంభిస్తారనే భయంతో పోర్చుగీస్ అధికారులు జాతీయశక్తుల అణచడం ప్రారంభించారు.

జనరల్ ఎన్నికల దృష్ట్యా అవసరమని కేంద్రహోంమంత్రి సూచన

ప్రపంచ సుందరిగా బ్రిటిష్ యువతి ఖర్నెట్ ఎన్నిక

లండన్, నవం 10

ఖర్నెట్ రోజ్‌మేరి ఫ్రాంక్‌లాండ్ (18 సంవత్సరాలు) గతరాత్రి ప్రపంచ సుందరిగా ఎన్నుకోబడింది. మొత్తం ప్రపంచ రాజ్యాలనుండి ఎన్నుకోబడి ప్రపంచ సుందరి పోటీకి నిలిచిన 87 గురు అందగత్తెల్లో ఈమె బ్రిటిష్ సుందరిగా ఈ వరకే ఎన్నుకోబడిన యువతి క్యుమింగ్‌టాంగ్ చైనాకు చెందిన విద్యార్థిని లీషూఆంగ్ (19) ద్వితీయ స్థానానికి స్పెయిన్ సుందరి మూడో స్థానానికి ఎన్నికైనారు. ప్రపంచ సుందరి పోటీలో ఫార్మోజా పాల్గొనడం ఇదేప్రథమ వర్యాయం. స్పెయిన్ సుందరిగా ఎన్నికైనకార్మెన్ సెర్వెరా(18)బార్సెలోనాకుచెందినది ఫ్రెంచి సుందరికి నాల్గోస్థానము, డెన్మార్కు సుందరికిఐదో స్థానం లభించాయి.

సింహళ సుందరి సుహిలా పెరీరాకు 12వ స్థానం వచ్చింది. న్యూజీలాండ్ సుందరికి, అమెరికా సుందరికి అధికార పూర్వకంగా స్థానాలు లభించలేదు.

దేశాభివృద్ధికి భంగం కలుగని విధంగా వ్యవహరించాలని సలహా

కలకత్తా, నవం 10

రానున్న జనరల్ ఎన్నికల సందర్భంగా మన దేశంలోని రాజకీయ పక్షాలన్నీ ఒక ప్రవర్తనా నిబంధనావళిని ఏర్పరచుకొని దానిని అనుసరించడం ఉత్తమమైన చర్య కాగలదని కేంద్రహోం మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

దేశపు వివిధ ప్రాంతాలలోని ఎన్నికల ఉద్వేగస్థితి ఏర్పడిందనీ వివిధపార్టీలు ప్రచారసన్నాహాలు ప్రారంభించాయనీ కార్యరంగంలోకి దిగుతున్నాయనీ కాంగ్రెస్‌ను ఎదిర్చదలచే పార్టీలు క్రమశిక్షణతో ఉదాత్తంగా వ్యవహరిస్తే బాగుంటుందని వీరు సూచించారు.

పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీఅతుల్యఘోష్ ఎం. పి. అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి దేశప్రగతికి ఏ విధముగాను భంగంకలుగకుండా చూడాలన్నారు. మన దేశంలోని రాజకీయ పార్టీలలో కాంగ్రెస్ పెద్దదయినందున దానిపై గురుతరమైన బాధ్యతలున్నాయని వివరించారు.

కేంద్ర హోంమంత్రి కమ్యూనిస్టు పార్టీ విధానాల విమర్శిస్తూ దాని సభ్యులలోనే వివిధ దేశీయ అంతర్జాతీయ సమస్యలపై భిన్న భిన్నాభిప్రాయాలున్నాయన్నారు. భారత ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని చైనాజరిపిన దురాక్రమణ విషయమై కమ్యూనిస్టుపార్టీలో ఒకవర్గం బలపడుతే మరొకవర్గం అట్టి దురాక్రమణ జరుగలేదన్న అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నదని కొన్నివేల చదరపుమైళ్ల భూభాగాన్ని చైనా ఆక్రమించుకోగా అదిదురాక్రమణ కాకపోతేమరిదురాక్రమణ అంటేఏమిటో కమ్యూనిస్టులకేతెలియాలని ప్రజలు కమ్యూనిస్టులవట్ల జాగ్రత్తవహించి ఉండాలని సలహాఇచ్చారు. వచ్చేఎన్నికలలో అధికారకాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెసువాదులు ఎవరైనా పనిచేస్తే వారిపైకఠినచర్య తీసుకోబడగలదని హెచ్చరించారు. పార్టీ ఐక్యతకుభంగం వాటిల్ల నివ్వరాదని చెప్పారు.

ఆయుధసహాయానికి కాంగో కేంద్రప్రభుత్వ అభ్యర్థన

ఆసియా, ఆఫ్రికాలలోని మిత్రదేశాలకు

లియోపాల్డువిల్లి,నవం 10

కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని అదౌలా తటస్థరాజ్యాలలోని రెండు మిత్ర దేశాలను ఆయుధ సహాయానికై అభ్యర్థించారు.

కటాంగా స్వతంత్ర ప్రతిపత్తిని అంతమొందించడానికి కాంగోలో పెరుగుతున్న అంతరంగిక అస్థిమితత్వాన్ని నిర్మూలించడానికి అదౌలా ఇండియా, యుగోస్లావియా దేశాల నుండి ఆయుధ సహాయాన్ని కోరారు. ఆఫ్రికా ఆసియా ఖండాలలోని మరికొన్ని మిత్ర దేశాలనుండి గూడా ఈతను ఇట్టి సహాయాన్నే కాంక్షిస్తున్నాడు

కాంగోలో ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితిని నిర్మూలించడానికి సమితి కాంగోలోకి ఆయుధాల చేరవేయడాన్ని నిషేధించిందని ఈ నిషేధం కాంగో కేంద్ర ప్రభుత్వంపై ఖచ్చితంగా అమలు పరచబడుతున్నా కటాంగా తనకు కావలసిన ఆయుధ సామగ్రిని చేరవేసుకుంటున్నదని ఈ కారణాల వల్ల కటాంగా సైన్యం తో పోల్చిచూస్తే కాంగో కేంద్ర ప్రభుత్వ సైన్యం బలహీనముగా ఉన్నదని కాంగో కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి.

రాష్ట్రంలో బంజరు భూమి

హైదరాబాదు, నవం 10

1954 నుండి 1961 సెప్టెంబరు లోగా ప్రజలకు పథ్నాలుగు లక్షల ఎకరాల బంజరుభూమిని ప్రభుత్వము పంచిందని ఇంకా సేద్యానికి అనువయిన బంజరుభూమి రైతులకు పంచడానికి 12,50 లక్షల ఎకరాలు కలదని రాష్ట్రప్రణాళికా శాఖామంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలిపారు.

ఇద్దరు పోలీసుల దుర్మరణం

రాయపూర్, నవం 10

లక్కిఘాటివద్దగల మొరంరాళ్ళ కుప్పలోకొంతభాగం కూలిపడటంవల్ల ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్‌లు దాని క్రింద చిక్కుకొని నల్గిపోయిచచ్చారు.

పోర్చుగీసు వలస ప్రాంతాల్లో సమాచార సేకరణ

7 గురు సభ్యుల సంఘం నియమింపబడాలని ధర్మకర్తృత్వ సంఘంలో ప్రతిపాదన

న్యూయార్కు, నవం 10

పోర్చుగీసు ప్రభుత్వం వద్దతిని నిరసిస్తూ పోర్చుగల్ ఆధీనంలోని ప్రాంతాలనుండి సమాచారాన్ని సేకరించేందుకు 7 గురు సభ్యులుగల కమిటీని నియమించాలని కోరుతూ నిన్న ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘంలో యుగోస్లావియా మరి 88 ఆఫ్రేషియా దేశాలు కలిసి తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ధర్మకర్తృత్వ సంఘమే సమాచారం సేకరించి జనరల్ అసెంబ్లీకి నివేదించాలని తీర్మానంలో పేర్కొన బడింది.

భారత ప్రతినిధి శ్రీ బి.ఎన్. చక్రవర్తి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

సమితి సభ్యదేశాలు పోర్చుగల్‌కు ఎట్టి సహాయమూ చేయరాదని కూడా తీర్మానంలో సూచించబడింది.

తీర్మానంమీద ఓటింగ్ వాయిదా వేయబడింది.

రెండు సవరణ బిల్లులు

అసాధారణ గజెటులో ప్రకటన

హైద్రాబాదు, నవం 10

రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ వేంకటేశ్వర ఉస్మానియా విశ్వవిద్యాలయాల చట్టాల సవరించే బిల్లు ఆంధ్ర తెలంగాణ జిల్లాబోర్డుల చట్టాల సవరించే మరో బిల్లు నేడు అసాధారణ గజెటులో ప్రచురింపబడినవి.

కేంద్ర ప్రభుత్వం నుండిగాని లేక యూనివర్సిటీగ్రాంట్స్‌కమిషన్‌నుండిగాని ఈవిశ్వవిద్యాలయాలు డబ్బును గ్రహించుటకై వీని చట్టాల సవరించుటకు పైబిల్లు ఉద్దేశిస్తున్నది. సాధారణ భూమిశిస్తువలెనే వాణిజ్య పంటలపై వేసేప్రత్యేక పన్నుమీద స్థానికసెస్‌ను వేసేందుకు జిల్లా బోర్డులకు అధికారమిచ్చేందుకు రెండవ బిల్లు సంకల్పింపబడింది.

జనరల్ అసెంబ్లీలో నెహ్రూ ప్రసంగం

న్యూయార్కు, నవం 10

వాషింగ్‌టన్ నుండి ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడికి వచ్చారు. న్యూయార్కులో రెండు రోజులు ఉంటారు. శ్రీ నెహ్రూ ఈ రాత్రి భారత కాలమానము ప్రకారము రెండు గంటలకు సమితి జనరల్ అసెంబ్లీ సమావేశములో ప్రసంగిస్తారు.

అణ్వాయుధాల నిషేధానికి సంయుక్త తీర్మానం

న్యూయార్కు, నవం 10

అణ్వాయుధాల ఉపయోగించడం సమితి నిబంధనావళికి వ్యతిరేకమని అందువల్ల ఐక్యరాజ్యసమితి సభ్యత్వ దేశాలు అణ్వాయుధాల ఉపయోగాన్ని నిషేధించేందుకు ఒక ప్రమాణ పత్రముపై సంతకాలు చేయడానికి వీలుగా ప్రత్యేక సమావేశాన్ని ఐరుపుటకు సభ్యరాజ్యాల అభిప్రాయాన్ని సమితి ప్రధాన కార్యదర్శి కనుగొనాలని నేడు సిలోన్, ఇథోపియా, ఘనా, లిబియా, సోమాలియా, సూడాన్, ట్యూనీషియా, ఇండోనీషియా దేశాలు ఒక సంయుక్త తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించాయి.

జైపూర్ మున్సిపాలిటి

జైపూర్, నవంబర్ 10

జైపూర్ మున్సిపల్ కౌన్సిల్‌కు చైర్‌మన్ వైస్‌చైర్‌మెన్‌లుగా భంవారీలాల్ శర్మ జగన్ భాటియా ఎన్నికయ్యారు, వీరిద్దరు జనసంఘ అభ్యర్థులు, ఈ స్థానాలకు పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థులు శ్యామ్‌బిహారీలాల్ నక్సేనా శాంతి స్వరూప్ స్వామి ఓడిపోయారు,

కొలంబోలో డైర్యర్ల సమ్మె

కొలంబో, నవం 10

సిలోన్ ప్రభుత్వ రవాణా బోర్డు కండక్టర్లు, డ్రైవర్లు దాదాపు 500 మంది నేడు సమ్మె చేయడము వల్ల కొలంబో బస్సు రవాణా వ్యవసాయేతర రంగాలు చాలాభాగం స్తంభించింది.

గణతంత్ర పరిషత్ స్వతంత్ర పార్టీ లీనీకరణ?

సుందర్‌నగర్, నవం 10

రేపు ఇక్కడ రెండు రోజుల పాటు జరిగే గణతంత్ర పరిషత్ వార్షిక సమావేశంలో స్వతంత్ర పార్టీలో గణతంత్ర పరిషత్తు లీనీకరణకు నిర్ణయం తీసుకోబడవచ్చును.

ఈ రెండు సంస్థల నాయకులు లీనీకరణకు ఏకాభిప్రాయులై ఉన్నారని స్వతంత్రపార్టీ నాయకులు ఒరిస్సాలో ఈతడవ జరిగే పార్లమెంటరీ ఎన్నికలలో పరిషత్ అభ్యర్థులు అంగీకరిస్తే ఇప్పుడే లీనీకరణ సాధ్యంకాగలదని లేనిచో ఎన్నికల అనంతరం ఈ లీనీకరణ తథ్యమని పరిషత్ ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు.

రాజస్థాన్ కాన్స్టబుల్‌కు పోలీసు పతకం

న్యూఢిల్లీ, నవం 10

రాజస్థాన్‌లో బారర్ జిల్లాలో హెడ్ కాన్స్టబుల్‌గా పనిచేసిన కీ. శే. శ్రీ లాభ్‌సింగ్‌కు రాష్ట్రపతి పోలీసు పతకము బహూకరించారని యీవాళ వెలువడిన భారత ప్రభుత్వ గెజెటులో ప్రకటించబడింది.

బందిపోటు దొంగలతో జరిగిన పోరాటములో శ్రీ లాభ్‌సింగ్ గొప్ప పౌరుషం చూపారనీ, అసాధారణ సాహసాన్ని కర్తవ్య పరాయణతను ప్రదర్శించారనీ, ప్రాణాలే అర్పించారనీ బహుమతి ప్రధాన ప్రకటనలో పేర్కొన్నారు.

పశుపోషణ, పాడిపరిశ్రమలకు రు.90 కోట్లు

తృతీయ ప్రణాళికలో కేటాయింపులపై శ్రీ మన్నారాయణ వివరణ

న్యూఢిల్లీ, నవం 10

ద్వితీయ ప్రణాళికా కాలములో పశుపోషణ, పాడిపరిశ్రమలకు రూ. 88కోట్లు ఖర్చుకాగా ప్రణాళికా సంఘం తృతీయ ప్రణాళికా కాలములో ఈ కార్యక్రమాలకు రూ 90 కోట్లు కేటాయించిందని ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ శ్రీ మన్నారాయణ్ గోసంవర్ధన దినోత్సవ సందర్భముగా ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ వెల్లడించారు.

భారత దేశంలో ఇప్పటికే జనసంఖ్య పశుగణం చాలా ఎక్కువగా ఉన్నందున ఇట్లలాగేందుకూ పాలు ఇచ్చేందుకూ రెండురకాల పశుగణాలను ఉంచుకోవడం సాధ్యం కాదనీ, అందువల్ల ఈ రెండింటికీ కూడా పనికివచ్చే పశుగణాలను పెంపొందించాలని ఆయనఅన్నారు.

గోవులవల్ల కలుగుతున్నలాభాలను సాధారణ ప్రజలు తెలుసుకొనేందుకు వీలుగా దేశములో ఏటేటా గోసంవర్ధన వారోత్సవాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అనేక సంవత్సరాలవరకూ భారత దేశపు రైతులు మరనాగళ్ళను గానీ తదితర భారీయంత్రాలనుగానీ వాడే స్థితిలో ఉండరనీ, ఆయనచెప్పారు ఎందుకంటే అవి ఖరీదయినవి. చిన్నచిన్న చెక్కలలో వాటిని ఉపయోగించడానికి వీలుండదు. రెండవది- అవిపాలుగానీ, ఘాసాలాన్ని పెంపొందించే ఎరువుగానీ ఇవ్వవు, అందుకే అనేక సంవత్సరాలవరకు భారతదేశంలో గ్రామీణ ఆర్థికవ్యవస్థకు గోవు పునాదిగా పరిగణింప బడుతుంది. అన్నాడు శ్రీ శ్రీమన్నారాయణ్.

పాలు, పండ్లు, కూరగాయలు కొరతగా ఉండడంవల్ల తత్ఫలితంగా వాటి ధరలు పెరగడంవల్ల జీవనవ్యయసూచి పెరిగినట్లు లెక్కలవల్ల తెలుస్తున్నదని ఆయన అన్నారు. పైగా పాలు సంపూర్ణాహారం. అవు పాలకుకూడా, గేదెపాలకు ఇచ్చేధరే ఇవ్వాలని నిర్ణయించబడిందనీ, అవుపాలలో కొవ్వు పదార్థం తక్కువగా ఉండడంవల్ల బాలల, రోగుల ఆరోగ్యరక్షణకు అది చాలా మంచిదనీ ఆయన అన్నారు.

పశుపోషణ, పాడిపరిశ్రమ కార్యక్రమాలకు సామాన్యప్రజల సహకారం ఇతోధికంగా లభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు

ప్రస్తుతం హైద్రాబాదు ఆబిడ్ రోడ్డులోని "కృర్ మంజిల్" లో గల ప్రజారోగ్య శాఖ పశ్చిమ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం, ప్రజారోగ్య శాఖ ఇన్వెస్టిగేషన్, డిజైన్స్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయము హైద్రాబాదు దోమల్ గూడాలోని గగన్‌మహల్ రోడ్డుపైగల 1-2-20వ నెంబరు ఇంటిలోనికి మార్చబడినాయి.

మీ వయస్సు

37 సం॥ లు ఉన్న

మీయొక్క చూపు మంచిగ పున్నట్లు అవుతె మీరు మీయొక్క కంటి నుంచి ఒక అడుగు దూరములో పెట్టి ఈ క్రిందపున్న వేటరు చదువుకునేది

పర్యవేక్షణలో సహకారి అయి తిరిగి వస్తువులు పెంపొందించడానికి కారణము కూడా అవుతుంది. పొడుపు అన్ని తరహాలోనూ చాలా అవసరమని నంబర్ పేరుపైన మహా తరహలుండే ఈ విధంగా కనిపించబడినది

మీరు వెనుకటివలె దగ్గరినుండి చిన్న అక్షరములను చదువ జాలలేరా? ఎప్పుడైనా సాయంకాలము చదువుతుండగా కొన్ని అక్షరపంక్తులు 2, 3 సెకండ్ల కాలము మీ దృష్టి నుండి అదృశ్యమైనట్లు అగునా? లేక చదువునపుడు తల నొప్పి, తల భారమనిపించునా? మీకు బట్టలు కుట్టుటలో కష్టమనిపించునా? సూదిలో దారము పెట్టజాలరా? బియ్యము, ఇతర ధాన్యములు ఏరుటలో కష్టమనిపించునా? లేక చదువుటలో భారమనిపించునా?

ఒకవేళ ఇట్లయిన యెడల ఇదే మంచి సమయము. మీ కండ్లను పరీక్షింపజేసి తగు కంటి అద్దములు చేయించుకొని వాడవలెను. కంటి పరీక్ష మాత్రమే సరిపోదు. కంటి అద్దము (లెన్సు) ఎన్నికకు కూడా ప్రఖ్యాత నేత్ర వైద్యుని సలహా అవసరము. పీరి సలహాతో ఏకీభవించవలెను. నేడే దేశపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులు డాక్టర్ లుఖ్మాన్ గారితో సంప్రదించండి:

మేనేజర్ షోరూం

డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్

"జనతా ఆప్టీషన్"

నిజాంపాహిరోడ్, హైద్రాబాద్.

ఫోన్ నెం 5141

మహిళలకు ప్రత్యేక పర్దా ఏర్పాటు కలదు.

క్లిష నం॥ కార్తీక శు॥ తదియ
ప 1-10 జ్యేష్ఠ ఉ 10-47
సా వ 6-33 మొ: 8-6 వరకు
(శాలివాహన శకము: 2-8-1883)
11-11-1961 శనివారము

"తోలు దిగవిడిచి నాగము
లీలఁ బొలుచు మాడ్కిఁ
గర్మలేపముఁ దనతోఁ గీలు
కొనినిక వెలుఁగు నిరా
లంబన బోధ ఘనుఁడు
రాజవరేణ్యా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్.నెం 35280

11 నవంబర్ 1961

శనివారము

మత్స్య పరిశ్రమ సప్తాహము

—(o)—

భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర మత్స్యశాఖ సమష్టి అధ్వర్యమున ప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌లో యీరోజునుండి మత్స్య పరిశ్రమ సప్తాహము నిర్వహించబడనున్నది. ఈ సందర్భమున మత్స్య ప్రదర్శన కూడ యేర్పాటు చేయబడుచున్నది. మత్స్య పరిశ్రమ సప్తాహమునకు రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి గారు ప్రారంభము గావించుట సందర్భోచితముగ నున్నది. మత్స్య పరిశ్రమపైన శ్రీ రామచంద్రారెడ్డి గారు తగిన శ్రద్ధ తీసుకొనుచున్నారనుటకు దీనిని నిదర్శనముగా పేర్కొనవచ్చును. ఈ సప్తాహము సందర్భమున ఉపన్యాసములతోపాటు కొన్ని ప్రయోజనకరమైన కార్యక్రమములు నిర్వహించబడుచుండుట ముదావహమైన విషయము. కుటీర పరిశ్రమగానున్న మత్స్య పరిశ్రమ కొద్దికాలములోనే ఆంధ్ర ప్రదేశ్‌లో ఆధునిక పద్ధతులపై నిర్వహించబడుట అభినందనీయము. చేపల ఉత్పత్తిదారులకు, బెస్తవారికి చేపలను అధునాతన పద్ధతులపై ఉత్పత్తి చేయు మార్గాలను బోధించుట యీ సప్తాహము, ప్రదర్శనల ముఖ్యోద్దేశమని తెలియుచున్నది. ఈ సందర్భమున మత్స్య పరిశ్రమలో శిక్షణ తరగతులు కూడ యేర్పాటు చేయబడుచున్నటులు తెలుపబడినది. ఈ శిక్షణ తరగతులలో శిక్షణ నిచ్చుటకు జంట నగరాలకు చెందిన నలభై మంది బెస్తవారిని ఎంపిక చేసుకొనినారు. మత్స్య పరిశ్రమకు సంబంధించిన కొన్ని చలన చిత్రాలను కూడ యీ సందర్భమున ప్రదర్శించుటకు నిశ్చయించబడినది; చలన చిత్రాల వలన యితర ప్రాంతాలలో మత్స్య పరిశ్రమయందు జరిగిన అభివృద్ధిని, ఆధునిక పద్ధతులను మన రాష్ట్రములోని మత్స్య పారిశ్రామికులు తిలకించుటకు అవకాశము యేర్పడగలదు. మత్స్య పరిశ్రమ సప్తాహములను, ప్రదర్శనలను హైదరాబాద్ నగరములోనేగాక రాష్ట్రములోని యితర ప్రాంతాలయందుగూడ నిర్వహించుట మిక్కిలి లాభదాయకముగ నుండగలదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు ఆరు వందల మైళ్ళ సముద్ర తీరము కలదు. ఇంత పెద్ద సముద్రతీరముతోపాటు నదులు, పురాతనమైన, ఆధునికమైన పెద్ద పెద్ద సరస్సులు, చెరువులు అనేకము మన రాష్ట్రమున కలవని చెప్పవలెను. ఇవన్నియు మత్స్య పరిశ్రమకు మిక్కిలి సానుకూలమైన స్థానములు. ప్రభుత్వ ప్రోత్సాహము లేని రోజులలోకూడ మన రాష్ట్రమున మత్స్య పరిశ్రమ యెంతో అభివృద్ధి చెందినది; కొందరికి మత్స్య పరిశ్రమ జీవనాధారముగకూడ నున్నది. చేపలలో శరీర పోషక పదార్థములైన విటమినులు, ప్రొటీనులు చాలాగలవని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. ఓషధులుగా ఉపయోగించు తైలములు తదితరమైన పదార్థములను చేపలనుండి తయారు చేయుటకు వీలు కలదు. సమృద్ధికరమైన ఆహార పదార్థముగనే కాకుండా యితర విధములకూడ చేపలను ఉపయోగించవచ్చును. అందువలన మత్స్య పరిశ్రమ వ్యాపార దృష్టితో చూచినను మిక్కిలి ప్రయోజనకరమైనదిగా స్పష్టమగుచున్నది. ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభముగాక ముందును మత్స్యపరిశ్రమపై ప్రభుత్వము శ్రద్ధ వహించినది. కాని యిటీవలనే మత్స్య పరిశ్రమ అభివృద్ధికి తీవ్రమైన కృషి జరుగుచున్నదని చెప్పవచ్చును. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలయందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున మత్స్య పరిశ్రమను అభివృద్ధిపరచుటకు ప్రయత్నములు జరిగినవి. యాంత్రికమైన పద్ధతులద్వారా చేపలను ఉత్పత్తి చేయుటకు రాష్ట్రములో తృతీయ ప్రణాళికా కాలమున పెక్కు కేంద్రాలను స్థాపించుటకు నిశ్చయము జరిగినది. ఇందు నిమిత్తము తృతీయ ప్రణాళికలో నూట పదిహేను లక్షల రూపాయలు కేటాయించబడినవి.

తృతీయ ప్రణాళిక కాలమునందే మత్స్య పరిశ్రమను ఆధునిక పద్ధతులపై రూపొందించుటకు మరికొన్ని పథకములు తయారు చేయబడినవి; చేపల నుండి తైలమును తీయు పరిశ్రమను యీ ప్రణాళికా కాలమునందే స్థాపించుటకు నిర్ణయించబడినది. ఇది మిక్కిలి అభినందనీయమైన విషయము. ఈ నిర్ణయమును అమలు చేయుటలో యెట్టి జాప్యము జరుగదని భావించుచున్నాము. మన రాష్ట్రమునగల అపారమైన మత్స్య సంపదను ఆధునిక పద్ధతులద్వారా సద్వినియోగము చేసుకొనుటకు బహుళమైన కృషి జరుగవలసియున్నది. సమర్థులైన శ్రీ రామచంద్రారెడ్డి గారి నేతృత్వమున యీ కృషి సత్వరముగా జరిగి మన రాష్ట్ర మత్స్య పరిశ్రమ లాభదాయకమైన వాణిజ్య పరిశ్రమగా అనతి కాలముననే రూపొందగలదని నిస్సందేహముగా విశ్వసించవచ్చును. మత్స్య పరిశ్రమ సప్తాహము సందర్భమున వ్యవసాయ శాఖా మాత్యులకు, మత్స్యశాఖాధికారులకు, పారిశ్రామికులకు అభినందనలు తెలుపుచున్నాము.

.....

మధ్యప్రదేశ్ గుర్రాలకు జబ్బు

భోపాల్, నవం 10

మధ్యప్రదేశ్‌లోని 89 జిల్లాలలో దడి డాఫ్రికా గుర్రపుజబ్బు నోకి 1675 గుర్రాలు చనిపోయాయి.

బెర్లిన్ సమస్య శాంతియుత పరిష్కారం అమెరికా లక్ష్యమని కెన్నడీ హామీ

అణ్వస్త్ర ప్రయోగాలపై కంట్రోళ్లులేని మార్టోరియం లాభించదని అనుమానం

ప్రతి సమస్యపైనా ఢిల్లీ-వాషింగ్టన్‌ల మధ్య సన్నిహిత సంప్రదింపులకు ఉభయ నాయకుల నిర్ణయం

వాషింగ్‌టన్, నవం 10

సుస్థిర ప్రపంచ శాంతి లక్ష్యం కొరకు ప్రయత్నాలు కొనసాగించడానికి ఇండియా- అమెరికాల మధ్య పరస్పరావగాహనకు ఇతోధికావకాశం లభించడానికి వాషింగ్టన్‌లో జరిగిన తమ సమాలోచనలు చర్చలు ఎంతో ప్రయోజనకరమైనవని నెహ్రూ-కెన్నడీలు తమ నాల్గు దినాల చర్చల అనంతరం సంయుక్త ప్రకటనచేస్తూ పేర్కొన్నారు.

బెర్లిన్ సమస్య శాంతియుత పరిష్కారానికే అమెరికా ప్రయత్నిస్తుందనీ కెన్నడీ ప్రధాని నెహ్రూకు హామీ నిచ్చారు. తనకి కంట్రోళ్ళతో అణ్వస్త్ర ప్రయోగాల నిషేధపుఒప్పందపు అవశ్యకత కూడా నెహ్రూ కెన్నడీలు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ముమ్ముందు పరస్పరం అన్నివిషయాల్లోనూ ఆలోచించుకోడానికి అత్యంత సన్నిహితంగా ఉండడానికి కూడా వీరు తమ ఉద్దేశాన్ని ఈ ప్రకటనలో వ్యక్తం చేశారు. నెహ్రూ పర్యటన సందర్భంగా కెన్నడీనెహ్రూలు చర్చించిన అంశాలను గురించి ఈ ప్రకటనలో ప్రస్తావించబడింది. తాము ప్రపంచంలో వివాదగ్రస్త ప్రాంతాలన్నింటి సమస్యలనూ దాదాపు చర్చించామని ఇరువురు నాయకులూ పేర్కొన్నారు ఉభయులచర్చలూ ఆనందంగా ప్రయోజనకరంగా కొనసాగాయని కూడా ప్రకటనలో తెలుపబడింది.

బెర్లిన్ శాంతియుత పరిష్కారం, ఆగ్నేయాశియా ప్రజలకు శాంతి స్వేచ్ఛలు సంపాదించి పెట్టడం, అణ్వస్త్ర ప్రయోగాలమీదకంట్రోలు, నిరాయుధీకరణ, కాంగో వ్యవహారం, ఐక్యరాజ్యసమితిని బలవంతమైన సంస్థగా రూపొందించే వివిధానం, అమెరికా విధానం, ఇండో,పాక్ సంబంధాలు-ఇవన్నీ నెహ్రూ-కెన్నడీల చర్చల్లో వచ్చిన అంశాలు ఉభయులూ తమ ప్రభుత్వాల విదేశాంగ విధానాల స్వరూప స్వభావాల్ని పరస్పరం ఎరుకపరుచుకున్నారు.

కాశ్మీర్ సమస్య ప్రస్తావనేలేదు

నెహ్రూ కెన్నడీలు తమ చర్చల్లో కాశ్మీర్ సమస్యను ప్రస్తావించలేదని తెలుస్తున్నది. ఇంతేకాక రెబిలివిజన్ ఇంటర్వ్యూల్లోకూడా కాశ్మీర్ సమస్య వార్తా ప్రాధాన్యంగల అంశంగాఅమెరికన్ విలేఖరులు భావించినట్లు తోచలేదు.

చివరకు కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ విలేఖరితో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ కెన్నడీ చాలా ఉత్సాహవంతుడైన వ్యక్తి అనీ తమ చర్చలు చాలాలాభదాయకమైనవనీ ఈ అవకాశం తనకు లభించినందుకు సంతసిస్తున్నాననీ అన్నారు.

సంయుక్త ప్రకటనఅంశాలు

బెర్లిన్ శాంతియుత పరిష్కారాన్నే ఉభయ నాయకులూ తమ లక్ష్యముగా ప్రకటించారు. లావోస్ సహజంగా తటస్థ రాజ్యంగా ఉండాలనీ ఏ విదేశీ రాజ్యం తో కయ్యమూ ఉండరాదనీ కూడా ఉభయులూ ఏకాభిప్రాయం తెలియజేశారు. ఇండియా అభ్యున్నతిపట్ల కెన్నడీ తమ తమ శ్రద్ధాసక్తుల్ని వెల్లడించారు. అణ్వస్త్ర ప్రయోగాల నిషేధావశ్యకతను ఇరువురూ తమ ప్రకటనలో పేర్కొన్నారు. మునుపటి మార్టోరియమ్‌ను రష్యా ఉల్లంఘించినందునా ఇప్పుడుకంట్రోలు లేకుండా తిరిగి మర్టోరియము విధించుటకోడానికి అమెరికా తన అంగీకారాన్ని తెలుపుతున్నది.

యుద్ధ నివారణావశ్యకతను ఇరువురూ పేర్కొని సాధారణ నిరాయుధీకరణ సంప్రదింపులకు చర్యలు గైకొనవలసిన ప్రాధాన్యాన్ని స్పష్టపరచారు.

కాంగోలో శాంతి స్థాపనకు ఐక్యరాజ్యసమితి కృషికి ఉభయ నాయకులూ సమీక్షించారు. సమితి కృషివల్ల ఐక్య కాంగో అవతరించగలదని ఇరువురూ ఆకాంక్షించారు. సమితి సేనల్లో 3వ వంతుగల భారత సేనలు కాంగోలో చేస్తున్న సేవను ప్రెసిడెంట్ కెన్నడీ ప్రత్యేకముగా ప్రశంసించారు.

నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో నెహ్రూగోష్ఠి

రష్యా తిరిగి అణ్వస్త్రప్రయోగాలకు పూనుకోడము ప్రమాదకరమేకాక సర్వనాశనకర చర్య అనికూడా ప్రధాని శ్రీ నెహ్రూ నేషనల్ ప్రెస్‌క్లబ్ వారు కావించిన విందు గోష్ఠిలో పునరుద్ఘాటించారు.

రష్యా అణ్వస్త్ర ప్రయోగాల పునః ప్రారంభమువల్ల ప్రపంచములో యుద్ధభీతి తిరిగి వ్యాపించిందని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

పాకిస్తాన్‌తో సహకరించాలనే అభిప్రాయాన్నే భారతదేశము కలిగి ఉన్నట్లు శ్రీ నెహ్రూ ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. ఇండియా- పాకిస్తాన్ల లీనీకరణను గురించిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాజకీయైక్యతను కూడా సూచించకోనని ఇండియా-పాకిస్తాన్‌ను కలపింప జూస్తున్నట్లు భావించడము ప్రచారము చేయడము జరుగ వచ్చునని శ్రీ నెహ్రూఅన్నారు.

ఉభయ జర్మనీలమధ్య ఇతోధిక సహకారము సంబంధాలు ఉండాలని శ్రీ నెహ్రూ సూచించారు. తీవ్రత తగ్గి వాతావరణము మారినప్పుడు గాని లేదా యుద్ధ పర్యవసానముగా గాని జర్మనీలు రెండూ ఏకంకావడం సంభవిస్తుందనికూడా శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

తాను తటస్థకూటమి వ్యక్తిగానీ ఆకూటమికి నాయకుడుగానీ కాదనీ తటస్థ రాజ్యాలన్నింటితో సహకరించాలని కోరుతుంటాననీ అప్పుడప్పుడు ఆయారాజ్యాలపై సత్ప్రయోజనాలకైతన పరపతిని ఉపయోగిస్తాననీ శ్రీ నెహ్రూ తనను తాను పరిచయం చేసుకున్నారు.

ఆఫ్రికాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన రాజ్యాలు వాటి సమస్యలతోనే సతమత మౌతున్నాయనీకాగా వాటికి బెర్లిన్ సమస్య, అణ్వస్త్ర సమస్యలు ప్రధానముగా తోచవనీ శ్రీ నెహ్రూ తిరిగి పేర్కొన్నారు.

ఐరోపా ఉమ్మడి మార్కెట్ ఇండియా వ్యాపార భవిష్యత్తుకు దెబ్బగా ఉంటుంది కాబట్టి దానికి ఇండియా వ్యతిరేకిస్తున్నదని నెహ్రూ ప్రస్తావించారు. ఐక్యరాజ్యసమితి కార్యాలయాన్ని అమెరికానుండి మరో దేశానికి మారిస్తే కొంత లాభము ఉందిగాని ఆమార్పిడము చాలా పెద్దపని అని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

ఇండియాలో సాగుతున్న అభివృద్ధి పట్ల ఇండియా సాధిస్తున్న ప్రగతిపట్ల ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ శ్రీ నెహ్రూ ఏ అభ్యున్నతిగాని ఒక్కక్షణములో సాగించేదికాదుకదా అన్నారు. ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలదృష్ట్యా ఆలోచిస్తే ఇండియా సాధించిన ప్రగతి ప్రశంసాపాత్రమే నన్నారు. గ్రామాలకు విద్య అత్యంత వేగంగా వ్యాపిస్తున్నదనీ గ్రామాల్లో స్వపరిపాలన వ్యవస్థ లేర్పడుతున్నాయనీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. త్వరగా గ్రామీణ భారతదేశ స్వరూపమే మారిపోతున్నదన్నారు.

ఇండో-అమెరికన్ సంబంధాలలో నూత్నాధ్యాయం

నెహ్రూ-కెన్నడీలసంయుక్త ప్రకటన ఇండియా— అమెరికా సంబంధాలలో నూతనాధ్యాయమని పి. టి.ఐ. విలేఖరి వ్యాఖ్యానిస్తున్నాడు.

శాంతివెల్లు పద్ధతిని వాషింగ్‌టన్, న్యూఢిల్లీల మధ్య అన్నిప్రధానాంశాలపైనా పరస్పరసంప్రదింపులకు ఉభయ నాయకులూ తలపెట్టినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. ఎవరి నిర్ణయాలు వారివైనప్పటికీఅభిప్రాయ భేదాలున్న అంశాలపై ఆ భేదాలకారణాలు మాత్రము పరస్పరము స్పష్టపరుచుకుంటారు. ఈ అంశము సంయుక్త ప్రకటనలోనే సూచించబడినట్లు తెలుపబడుతున్నది. ఇండియా అమెరికా సంబంధాల నేపథ్యములో కాశ్మీరు సమస్య ఎంత మాత్రం ఉండబోదని నెహ్రూ కెన్నడీచర్చలద్వారా సంయుక్త ప్రకటనద్వారా వెల్లడైనట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు. కాశ్మీర్ సమస్యపట్ల అమెరికా తాటస్థ్యమే వహించగలదట.

కెన్నడీ కాంగోలో భారత సేనల కృషిని అభినందించటము ద్వారా బ్రిటన్‌లో ఈమధ్య సాగిన విమర్శల్ని అమెరికా బలపరచలేదని స్పష్టమైనదని వ్యాఖ్యానించబడుతున్నది. ఐక్యకాంగోలక్ష్యముపట్ల అమెరికా దృక్పథము కొన్ని ఐరోపారాజ్యాల దృక్పథముకన్న ఇండియా దృక్పథానికే సాన్నిహిత్యంగా ఉన్నట్లు సంయుక్త ప్రకటనవల్ల తెలుస్తున్నది.

కెన్నడీతో తుదిసమావేశం

ప్రధాని శ్రీ నెహ్రూ నిన్నసాయంత్రము కెన్నడీతో తుది సమావేశము జరిపారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఈ సమావేశములో ప్రధాని నెహ్రూతోపాటు విదేశాంగశాఖ కార్యదర్శి ఎం. జె. దేశాయి, భారతరాయబారి బి. కె. నెహ్రూలుకూడా పాల్గొన్నారు.

భారత విద్యార్థులకు సలహా

వాషింగ్‌టన్‌లో శ్రీ నెహ్రూ భారత విద్యార్థులు ఇతర భారతీయుల సమావేశములో ప్రసంగిస్తూ ఉన్నత విద్యకై విదేశాలకు వచ్చిన భారతీయులు తమ విద్యార్జన అనంతరము వెంటనే స్వదేశానికి వెళ్ళి భారత పునర్నిర్మాణోద్యమములో సాయశక్తులా పాల్గొనాలని సలహా ఇచ్చారు. ఒకవేళ అర్థికం దృష్ట్యా కొంత త్యాగం చేయవలసి వచ్చినప్పటికీ యీ సాహస కార్యంలో భారత విద్యావంతులు పాల్గొనవలసిందని ఆయన కోరారు. తన విద్యార్థుల్ని విదేశాలకు పంపడానికి ఇండియా ఎంతో త్యాగం చేసిందనీ తిరిగి దేశ అభ్యున్నతికి వారు కృషిచేసి ఋణం తీర్చుకోవలసి ఉందన్నారు.

ఇండో- చైనాసమస్య

ఇండో చైనాలో కమ్యూనిస్టు ప్రభావాన్ని ఎదుర్కొనాలంటే పైనికబలం ద్వారా ఓర్వాన్ని పెంపొందించడం మార్గంకాదనీ అంతర్జాతీయ కమిషన్ సక్రమంగా పనిచేయగలిగేట్లు వీళ్ళాం ప్రభుత్వాలు సహకరించేట్లు చేయాలని ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. ఇండో చైనాలో కమ్యూనిస్టు ప్రభావం పెరగాలని తాను భావించడము లేదనికూడా ఆయన చెప్పారు.

మరోప్రశ్నకు జవాబుగా పాశ్చాత్యరాజ్యాల వలస తత్వము క్రమేపీ అంతరిస్తున్నదన్నారు.

విజయవంతంగా నడుస్తున్న విద్యార్థుల దినపత్రిక

అమెరికా హార్వర్డు యూనివర్సిటీవారి కృషి

(మా. వి.)

హైద్రాబాద్, నవం 10

అమెరికాలో మూడు ంబాతిక శతాబ్దాల చరిత్రగల ప్రముఖ ప్రయివేటు విశ్వవిద్యాలయం హార్వర్డు యూనివర్సిటీ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తమ సమస్యలు యితర విద్యావిషయకవిమర్శలు ప్రతిబింబించగల ఒక దినపత్రికను నిర్వహిస్తున్నారు. ఈదిన పత్రిక నిర్వహణలో యూనివర్సిటీ అజ్ఞాయిషీ ఏమాత్రం లేదు. సాధారణ వార్తా ప్రాధాన్యం కూడా ఉండే యీ దినపత్రికకు విద్యార్థులే పనిచేస్తారనీ వ్యాపార దృష్ట్యా యీ పత్రిక విజయవంతంగా నడుస్తున్నదనీ హార్వర్డు యూనివర్సిటీ ప్రెసిడెంట్ (వైస్ ఛాన్సలర్) డా॥ నాథన్ ఎం ప్యూసే నేటి ఉదయం విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

గాలీపురములో జేరూన్

గాలీపుర గాంధి విగ్రహమువద్ద 10వ తేదీ శుక్రవారం నుండి శ్రీ క్రిష్ణి లక్ష్మీనరసింహశర్మ భాగవతారుచే శ్రీ సంపూర్ణ మహాభారతము హరికథా కాలక్షేపం జరుగుచున్నది.

పోషకాహారంపై ప్రాంతీయ గోష్ఠి

హైద్రాబాదు, నవం 10

డిసెంబర్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఇక్కడి జాతీయ పరిశోధనా ప్రయోగశాలలో పోషకాహారాన్నిగూర్చి ప్రాంతీయ గోష్ఠి జరుగుతుంది ఈ గోష్ఠి సమితి ఆహార వ్యవసాయసంస్థ ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యానజరుగుతుంది. దీనికి ఆగ్నేయ ఆసియా దూరప్రాచ్య దేశాల ప్రతినిధులుహాజరవుతారు.

నిజాంపురం ప్రజల ఔదార్యం

మూసాపేటలో పాఠశాల హాలు నిర్మాణానికి భూరి విరాళం

(మా.వి)

మహబూబ్‌నగర్, నవం 10

మూసాపేట గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ వారు ఒకనాటక ప్రదర్శన ద్వారా నిధి పోగుచేసి పాఠశాలలో ఒకహాలు నిర్మించడానికి నిర్ణయించుకున్నారు. ఈ నాటక ప్రదర్శనం ఈనెల 19న జరుగుతుంది. విద్యాకమిటీ వారు గ్రామాలకువెళ్ళి టికెట్లను విక్రయిస్తున్నారు. నిజాంపురం గ్రామానికివారు వెళ్ళినప్పుడు శ్రీ నరసింహారావు పట్వారీ తమ గ్రామ ప్రజల తరపున హాలు నిర్మాణానికి ఆయ్యేవ్యయంలో సగము భరించుటకు వాగ్దానంచేశారు. శ్రీ నరసింహారావు వారి గ్రామ ప్రజల ఔదార్యాన్ని విద్యాకమిటీ అభినందించింది.

శ్రీమద్ భగవద్గీతా ప్రవచనము, విశ్వశాంతి కొరకు - గాయత్రీ మంత్రసంపుటిత అథర్వేదస్వాధ్యాయ మహాయజ్ఞము శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయము (అపులమంద, సికింద రాబాదు)లో శ్రీ పండిత్ గోపదేవ్ శాస్త్రిచే 12వ తేదీ ఆదివారమునుండి డిసెంబరు 18వరకు జరుపబడుతుంది. మేయర్ శ్రీరామ్మూర్తి నాయుడు ప్రారంభోత్సవము జరుపుతారు.

కోడిగుడ్డంత రేడియో

బాన్, నవం 10

పశ్చిమబెర్లిన్‌లో ఈమధ్యనే జరిగిన రేడియో టెలిఫోను, టెలివిజన్ ప్రదర్శనంలో ఎన్నెన్నో చిత్రవిచిత్ర మయిన ట్రాన్‌సిస్టర్ రేడియోలు ప్రదర్శించారు. వీటిలో కోడిగుడ్డంత రేడియో ఒకటి ఉంది. మరొక దాంట్లో రేడియోలోని రిసీవరు, లౌడ్‌స్పీకరు వేరువేరుగా వున్నాయి. రిసీవరు కావలసిన చోట పెట్టుకొని లౌడ్‌స్పీకరుని వినడానికి అనువయినదూరములో పెట్టుకోవచ్చు.

సమితి తీర్మానాలు ఛార్టర్‌కు విరుద్ధమైనవట

ధర్మకర్తృత్వ సంఘంలో పోర్చుగీసు విదేశాంగమంత్రి ధోరణి

న్యూయార్క్, నవం 10

అంగోలాలో పోర్చుగీసు ప్రభుత్వము దమనకాండను అనుసరిస్తున్నదన్న ఆరోపణను ఖండిస్తూ పోర్చుగల్ విదేశాంగ మంత్రి డా॥ ఆల్బర్టు ప్రాంతో నొతీరా ఒక అంతర్జాతీయ మెజార్టీ ఇష్టాలకు తమదేశం తలఒగ్గలేదన్నాడు.

పోర్చుగీసువలసల్లోని పరిస్థితిపై సమాచారం అందజేయాలని సమితి చేసిన తీర్మానాలు సమితి ఛార్టరుకు విరుద్ధంగా ఉన్నాయనీ పోర్చుగల్ సమితి ఛార్టరును మన్నిస్తుందేగాని తద్విరుద్ధమైన తీర్మానాన్నిమన్నించాల్సిన అవసరంలేదనీ కూడా అతడు వాదించాడు.

డా॥ ఆల్బర్టు సమితి ధర్మకర్తృత్వ సంఘంలో మొన్న ప్రసంగిస్తూ పోర్చుగీసు ప్రభుత్వం మీద చేయబడిన ఆరోపణలను ఖండించి అంగోలాలోపోర్చుగల్ మారణ హోమం కావిస్తున్న దంటూచేతనైనంత అతిశయోక్తులతో వీలున్నంత దుష్ప్రచారంచేయడం జరిగిందన్నాడు. పోర్చుగల్‌ను తీవ్రంగా విమర్శిస్తున్న దేశాలన్నీ వ్యక్తిస్వేచ్ఛ వ్యక్తిహక్కులులేని దేశాలేననీ బహిరంగంగా జాతివివక్షణ అనుసరింపబడుతున్న దేశాలేననీ జాతిసత్వాన్ని శాసన రీత్యా అమలు జరుపుతున్న దేశాలేననీ కూడా డా॥ ఆల్బర్టు అన్నారు.

డా॥ ఆల్బర్టు భారతదేశాన్ని ప్రత్యేకంగా పేర్కొని తన ప్రసంగంలో జె. హెచ్. సాహ్నీ శ్రీ మీనన్‌లను విమర్శించాడు.

పశ్చిమ బెర్లిన్‌కు స్వేచ్ఛా స్థాయి

రష్యా నాల్గు అంశాల నూతన పథకం ఒకటి పాశ్చాత్య దేశాలకు పంపిందట

మాస్కో, నవంబర్ 10

రష్యాచే జర్మన్ శాంతిసంధిపై సంతకాలుంచే ముందుగా పశ్చిమబెర్లిన్ స్థాయినిస్థిరపరిచే నాలుగు అంశాల పథకం ఒకటి పాశ్చాత్యరాజ్యాలకు అందజేయబడినట్లు నేడు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తూర్పు జర్మనీతో శాంతి సంధి కానొక్కటిగా చేసుకొని ఆప్రాంతపరిధిపై పశ్చిమ బెర్లిన్ సమస్యను పరిష్కరించ తలపెట్టిన రష్యా విధానం యీచతురంగ పథకంద్వారా కొంత నడలించబడినట్లు భావించబడుతున్నది.

పాశ్చాత్య దేశాలకు రష్యా ప్రతిపాదించిన పథకంలోని నాల్గింశాలు ఇవి:

(1) పశ్చిమ బెర్లిన్ ప్రజలకు స్వేచ్ఛను పాశ్చాత్య రాజ్యాలకు రాకపోకల స్వేచ్ఛను గ్యారంటీ చేస్తూ బెర్లిన్‌ను ఆక్రమించుకొని ఉన్న నాల్గు రాజ్యాలు-అమెరికా,బ్రిటన్,ఫ్రాన్స్, రష్యాలు-ఒక ఒప్పందానికి రావడం. (2)ఈగ్యారంటీలనుమన్నిస్తూ

డి బాస్ దేవిడ్ పర్డ్

12-11-61 ఆదివారం ఉ. 10-00 గం.

వేలం

పెద్దమొత్తములో లంగూన్ టేక్ వుడ్ దూలములు 24 అ. 15×15, సైజువి. వాసములు. తలుపులు కిటికీలు, మల్లీ తలుపులు ఇనుపకమ్ములు గర్డర్లు సైజులు: 15'×8" "×8" 12'×4 "×2", 20'×10" ×5," 12'×5"×2" జింక్ షీట్లు, టేక్ వుడ్ బల్లీస్ మరియు నిర్మాణపు సామగ్రి ఫర్నిచర్, క్రాకరీ డ్యూరీలు. సైకిళ్ళు ఒక ఇంగ్లీషు బ్యాటరీ ఛార్జర్ ఎస్టేట్ అడ్మిని స్ట్రేటర్ జనరల్, అఫీషియల్ ట్రస్టీల అనుమతిన మిస్ హిల్డామండ్ గిల్సన్ ఒక ఫిలిప్స్ రేడియోసెట్ మరియు అనేక రకముల గృహాలంకరణ వస్తువులు గలవు.

నవంబర్ 11 శనివారం తనిఖి

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్



హోమివాడియాన్ సంపూర్ణ రామాయణం

గేవాకలర్ లో

8 వ వారం

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30. మరియు

మోహన్ రామా

నిజామాబాద్ వరంగల్

(తెగులు చిత్రం)

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

8 వ వారం

నేడు, రేపు

ప్రతిరోజు

ఉ॥ 11-0 గం॥ కు

ప్రత్యేక ఆట:

చరణదాసి

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, ఎన్.టి. రామారావు, అంజలీదేవి, సావిత్రి, రేలంగి.

ప్రభాత్ - హైదరాబాద్.

12 వ సంయుక్త వారం

కవితా చిత్రాన్:

వాగ్దానం

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, గిరిజ.

రాజేశ్వర్ - సికింద్రాబాద్.

రీగల్ - బైరతాబాద్

ఆటలు: 2-00, 6-30, 9-30 గం॥

శ్రీ ఫిలిమ్స్ విడుదల.



హైదరాబాదు-ఎ

ఆదివారం నవంబరు 12

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని 6 55 కార్యక్రమ వివరణ,

రాజ్‌కమల్ కళామందిర్స్

ఫూల్ ఔర్ కలియాఁ

నిర్మాత: వి. శాంతారాం

ఈ సంవత్సరములో ఉత్తమచిత్రముగా ప్రధానమంత్రి బంగారుపతకము పొందిన చిత్రము

ప్రతిరోజు ఉ॥ 11-30 గం॥

ప్రత్యేక ఆట.

బసంత్ - హైదరాబాద్

మామూలు ఆటల రేట్లప్రకారమే ప్రవేశము

పాఠశాలలకు ప్రత్యేక తగ్గింపు ఆటలు గలవు.

సంప్రదించండి:

మేనేజిమెంట్: ఫోన్: 34472.

6 వ సంయుక్త వారం

నూతన్ ఫిలిమ్స్ సమర్పించు:

ప్యాస్‌పోర్ట్

(వయోజనులకు మాత్రమే)

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, కె. ఎన్. సింగ్, నజీర్ హుసేన్, హెలెన్.

జమ్‌ఖుడ్ - హైదరాబాద్

(పూర్తి ఏర్ కండిషన్డ్)

12-30, 3-30, 6-30, 9-30.

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

ప్రభాత్ - నిజామాబాద్

—వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్

8 వ సంయుక్త వారం

రామకృష్ణా ప్రొడక్షన్స్

టాక్సి రాముడు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, దేవిక, జగ్గయ్య, రేలంగి, రాగిణి, గుమ్మడి, గిరిజ.

దీపక్ - హైదరాబాద్.

అలంకార్ - సికింద్రాబాద్

2-30, 6-00 మరియు 9-30 గం॥

—ఈస్టిండియా విడుదల.

4 వ సంయుక్త వారం

భానుఫిలిమ్స్ సమర్పించు:

ఎ. ఎల్, ఎన్. ప్రొడక్షన్స్

* జేబుదొంగ *

(తెలుగు)

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, బి. సరోజాదేవి, తంగవేలు. నంబియార్, నాగయ్య, ఎం. ఎన్. రాజం.

దర్శకత్వం: భీమ్‌సింగ్,

సాగర్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు మార్కండేయ- వరంగల్

—ఈస్టుఇండియా విడుదల.

రాకపోకలు

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పట్టాభిరాజు యీ నెల 18వ తేదీనుంచి 29వ తేదీవరకు ఏలూరు, గుంటూరు, కాకినాడ నగరాలలో పర్యటిస్తారు. ఈ మూడుచోట్ల ఆయన కాంగ్రెసు కార్యకర్తల సమావేశాలలో ప్రసంగిస్తారు.

శ్రీ. పల్లంరాజు ఈనెల 17వ తేదీ రాత్రి విజయవాడకు రైలులో వెళ్ళుతారు. విజయవాడ చేరిన తర్వాత ఆయన తమ పర్యటనను ప్రారంభిస్తారు.

పోలీసు కాల్పులవల్ల ఒకనిమృతి

బళ్లారి, నవంబర్ 10

బొమ్మనహాల్ గ్రామంలో ఉద్రిక్త ప్రజాసమూహంపై పోలీసులు కాల్పులు జరుపడంవల్ల గత రాత్రి ఒకరుచనిపోయారు. ఒక సబ్ ఇన్స్పెక్టర్ తోసహా అరుగురు పోలీసులకు గాయాలుతగిలినవి. మద్యనిషేధ సందర్భంగా పోలీసులకు- ప్రజలకు ఘర్షణరేగింది.

7.00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 "అమరవాణి" 7-45 సుబద్ధ సంగీత్ 8-00 అం.వా. 8-15హిం.వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్ 8-35 సుబద్ధ సంగీతము 8-45 పిల్లలకు పాటలు 9-00 "బచ్చోం కేలియే" 9-30 రేడియో సంగీత సమ్మేళనం హిందూస్థానీ సంగీతం 12-30 చిత్ర జగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-45 విరామసంగీతం 1-50 తె వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం పిల్లల కార్యక్రమము 3.00 దక్షిణాంధ్ర యుగము నాటిక రచన: విశ్వనాథ సత్యనారాయణ 3-30 క్రికెట్ వ్యాఖ్య, 3-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

4.00 క్రికెట్ వ్యాఖ్య, 5-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 మీరాబాయ్ నాటిక (హిందీ) 7-55 విరామసంగీతం 8-00 హైదరాబాదు బి వలె, 8-30 రేడియో న్యూస్‌రీల్ 8.50 హైదరాబాదు బి వలె, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 హిందూస్థానీ సంగీత కచేరి మీరాబాయ్ బాడ్కర్ 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

40.02 మీ (4120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8.00 హైదరాబాద్ ఎ వలె 8-30 తిరుచ్చి స్వామినాథన్ (బెంగుళూరు నుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-40 క్రికెట్ వ్యాఖ్య 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం 2 20 హైదరాబాదు ఎ వలె, 3-50 ప్రసార సమాప్తి.

4-05 హైదరాబాద్ ఎ వలె, 5-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 నెమ్మంగుడి ఆర్. శ్రీనివాసఅయ్యర్ 8.00 హైదరాబాద్ ఎ వలె 9-00 అం. వా. 9-15 సంగీత సాహిత్య సామరస్య ప్రశంస ఇద్దరివలెనె. పదం: (సౌరాష్ట్ర) ప్రొ॥ విస్సా అప్పారావుతో పరిచయము 9-30 కర్ణాటక సంగీత కచేరి 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-3 శుభోదయం. 6-35 భక్తి రంజని: దీక్షితదాస్ కీర్తనలు 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం! ఎస్.సి హెచ్. సత్యనారాయణ 8-00 అం.వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, చిన్నపిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 10-40 క్రికెట్ కామెంట్రీ 12-35 షేక్ చినమౌలాసాహెబ్: నాదస్వరం 1-30 లలితసంగీతం 1-50 తె. వా, 2-00 క్రికెట్ కామెంట్రీ 3-00 దక్షిణాంధ్రయుగము; నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 3-30 క్రికెట్ కామెంట్రీ 3-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

4-05 క్రికెట్ కామెంట్రీ 5-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో సంగీతసమ్మేళనము (మద్రాస్ నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే, 8-50 విరామసంగీతం 9-00 అం.వా, 9-15 లలిత సంగీతం: 9-30 (మద్రాసునుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

థాయిలాండ్ రాజు ప్రేమ్ పురాచతర్, వారి సతీమణి రెండు రోజులు ఆంధ్ర రాజధానిలో గడిపి 9 వ తేదీ ఉదయం మద్రాస్ వెళ్ళిపోయారు. వీరు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు స్వాగతమివ్వబడిన దృశ్య మిది.

రాష్ట్రవ్యాప్తంగా జయంతి త్రయ ఉత్సవాలు

నోర్గుల మల్లిపల్లి

పంచాయతీరాజ్య ద్వితీయ వార్షికోత్సవము సందర్భమున యీనెల 1న గ్రామ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులుమరికొందరు గ్రామపౌరులు కల్సి ఉదయము ప్రభాత్ ఫేరి పతాక ఆవిష్కరణ ఎస్. నర్సింహారావు ఉపాధ్యాయులచే ఆవిష్కరించ బడినది పంచాయతి రాజ్యలక్షణము, ప్రజల బాధ్యతలు శ్రీ రాఘవరెడ్డి ఆతిథులు బి నూరు గ్రామము ఇబ్రాహింపట్టణము తాలూకావారు విశదముగా తెలిపినారు. మధ్యాహ్నము ఆటల పోటీలు సాయంత్రము విద్యార్థులచే ప్రార్థన జరిపిన తదుపరి ఝుండాను దించనయినది.

జఫర్‌గడ్ సమితిస్థాయి

పంచాయత్ రాజ్ పార్టి వార్షికోత్సవము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల జఫర్‌గడ్ ప్రాథమిక పాఠశాల పడ్డెగూడ ప్రాథమిక పాఠశాల, ఇమ్మత్ నాగారం విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు రైతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మొదలగువారందరు కలసి బ్రహ్మాండమైన ఊరేగింపుతో గ్రామ పంచాయతి కార్యాలయము ముందు శ్రీ పి. రాజమౌళి సర్ పంచ్ జాతీయ జండా ఎగురవేసిన తరువాత ఊరేగింపుద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం ముందు శ్రీ జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ సి. శేషగిరిరావు జాతీయజండా ఎగురవేసిరి. ఈఉత్సాహ కార్యక్రమాలను తిలకించుటకై శ్రీ బి. కేశవ రెడ్డి ఎమ్. ఎల్. ఎ శ్రీ సహకార సంఘముల డిప్యూటి రిజిస్ట్రార్ వరంగల్, శ్రీ కె. లక్ష్మి నరసింహారెడ్డి అధ్యక్షులు పంచాయతి సమితి వర్ధన్నపేట, శ్రీ పంతిని మాధవరావు ఉపాధ్యక్షులు పంచాయతిసమితి (వర్ధన్నపేట) శ్రీ లక్ష్మి నర్సింహ్మారావు ఇన్‌స్పెక్టర్ సహకార శాఖ (వర్ధన్నపేట) శ్రీ జి. డి. రాంకృష్ణారెడ్డి పాల్గొనిరి. తర్వాత నూతన గ్రంథాలయం ప్రారంభోత్సవము శ్రీ పంతిని మాధవరావుచే (ఉపాధ్యక్షులు పంచాయతి సమితి వర్ధన్నపేట) జరుపబడినది. శ్రీ బి. కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశమేర్పాటు చేయబడినది. శ్రీ సహకార సంఘముల డిప్యూటి రిజిస్ట్రరుగారు శ్రీ పింగిలి సంజీవ రెడ్డి (జిల్లా గ్రంథాలయకార్యవర్గసభ్యులు) గ్రంథాలయ అభివృద్ధి గూర్చి వీటి యొక్క సాధక బాధకాల గూర్చి క్లుప్తమైన సందేశముల నొసంగిరి.

తిర్మలాపురం

తిర్మలాపురం గ్రామములో ఈ నెల 1వ తేదీ ఉదయం బడిపిల్లలతో ప్రభాత ఫేరి ఝుండా వందనము శ్రీ చిరంజీవులు సర్ పంచ్ పతాకము ఎగురవేశారు. శ్రమదానము సాయంత్రం బహిరంగ సభ జరిగినది. రాత్రి బడిపిల్లలతో నాటకాలు వేయనయినవి. శ్రీ చిరంజీవులు (సర్ పంచ్) గెలుపొందిన పిల్లలకు బహుమతులు పంచిపెట్టినారు. తర్వాత కార్యక్రమము ముగిసినది.

మునగాల

మునగాలలో నవంబరు 1న గ్రామ పంచాయతి విద్యా కమిటీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యమున ఇక్కడ పంచాయతి ద్వితీయవార్షికోత్సవము, ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవము బ్రహ్మాండముగా జరుపబడెను.

ఉదయము పాఠశాలఆవరణములో పంచాయతీ అధ్యక్షులు శ్రీ పుప్పాల లక్ష్మారెడ్డి పతాకావిష్కరణముగావించిరి. ఊరేగింపు శ్రమదానములలో గ్రామస్థులు, విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొనిరి. సాయంత్రము ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీ కోట సీతారామ శర్మ అధ్యక్షతన సభ జరిగెను. ఆటల పోటీలలో విజేతలగు విద్యార్థులకు శ్రీ నల్లపాటి వెంకట్రామ నర్సయ్య బహుమతి ప్రదానము చేసిరి.

ప్రణాళిక – అభివృద్ధి – కుటుంబ నియంత్రణము – వయోజన నిర్బంధ ప్రాథమిక విద్య – మద్యపాన నిషేధముగూర్చి శ్రీ ప్రధానోపాధ్యాయుల వారు, శ్రీ నల్లపాటి వారు, తాలూకా పంచాయతీ ఆఫీసరు శ్రీ హనుమంతరావుగార్లు ప్రసంగించిరి. విద్యార్థులచే నృత్యనాటికలు, "గ్రామ సేవక్" నాటిక ప్రదర్శింపబడెను.

భోరంపేట

మేడిచర్ల బ్లాక్ భోరంపేట గ్రామములోపంచాయతీరాజ్యద్వితీయవార్షికోత్సవ సందర్భమున పాఠశాల బాల బాలికలచే 6-30 గం॥ ప్రభాతఫేరిఊరేగింపు చేయబడినది. 9 గం॥ నుండి స్థానిక (జిల్లా పరిషత్) మాధ్యమిక పాఠశాల బాలబాలికలచేఆటలపోటీలు ఉపాధ్యాయులచే నిర్వహింప బడినవి.

భరంపూరు

భరంపూరు గ్రామములో ఈ నెల 1 న పాఠశాల విద్యార్థులచే ప్రభాత్ ఫేరి జరుపబడినది. గ్రామ పంచాయతి ఆఫీసువద్ద పాఠశాల భవనము వద్ద త్రివర్ణ పతాకములను సర్ పంచ్‌గారిచే ఎగురవేయ బడినవి. తర్వాత పాఠశాల విద్యార్థులకు మిఠాయి పంచబడినది.

గ్రామములోని హరిజనవాడల పరిశుభ్రత విషయమై పంచులు తదితర పంచాయతీ సభ్యులచే హరిజనవాడలు శుభ్రపరచబడ్డాయి. గ్రామ రైతులు యువకులు మొదలగువారు శ్రమదానము చేసి 400 అడుగులరోడ్డువేశారు.

పాఠశాల ఆవరణలో ఆటలపోటీలు జరుపబడినవి సాయంత్రం బహిరంగ సభ;వినోద కార్యక్రమములుజరిగాయి. ఆటలపోటీలలో నెగ్గినవారికి సర్ పంచ్ గారిచే బహుమతులు పంచబడినవి. శ్రమదానము చేసినవారికి తదితరులకు తేనీటివిందు చేయబడినది.

గుంటూరు

అఖిల సాహిత్యకళాభివర్ధక ఆంధ్ర సంఘ అధ్యర్యాన ఆంధ్రప్రదేశ్ అవతరణదిన వార్షికోత్సవం వైభవముగా జరిగింది. ఈ సందర్భములో ఆంధ్ర నట పితామహ స్వర్గీయ హరిప్రసాదరావు స్మారక చిహ్నముగా నెలకొల్పబడిన బహిరంగనాటకశాల శ్రీ హరిప్రసాద సంస్కృతి సదనద్వితీయవార్షికోత్సవము కూడా అత్యంత ఉత్సాహముతో జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ఆస్థానకవి అభినందనోత్సవము అభినందన గ్రంథ ఆవిష్కరణోత్సవముకూడ అత్యంత జయప్రదముగా జరిగినవి.

పెద్దమంగళవరం (చేవేళ్ళసమితి)

పెద్దమంగళవరం గ్రామంలో యీ నెల 1 న పంచాయతీ రాజ్ రెండవ వార్షికోత్సవ సందర్భంలో ప్రభాత ఫేరి శ్రమదానంనిర్వహించబడినాయి శిశు సంక్షేమ కేంద్రానికి విద్యార్థుల మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ప్రారంభోత్సవాలుజరిగాయి. సాయంత్రము ఆటల పోటీలు బహిరంగసభ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినాయి.

సుల్తానాబాదు

గ్రామ పంచాయతీ ఆధ్వర్యమున పురజనులును విద్యార్థులును సమీకరణచేసి శ్రీ యస్. నరసింగరావు సర్ పంచ్ ఆధ్వర్యమున మేళతాళములతో జనగణమన జాతీయ గీతాలతో జండావందనం గావించినారు పురజనులందరు ఉత్సాహముతో శ్రమదానంచేసి తెండా సమీపములోఉన్న మరిచెట్టునకు గద్దెనిర్మించినారు. తరువాత జరిగిన క్రీడాపోటీలలోపాల్గొని గెలుపొందినవారికి సభలో బహుమతు లందజేయబడినాయి.

పాఠశాల భవన నిర్మాణమునకై శ్రీ సర్ పంచ్ ఆధ్వర్యమున శంకుస్థాపన జరుపబడినది.

వచ్చే 14 వ తేదీ నెహ్రూ జన్మదిన సందర్భములో గ్రామ ప్రజలందరు యేకగ్రీవంగా శ్రమదానంచేసి భవన నిర్మాణ పునాదులనుతీయుటకై నిశ్చయించుకున్నారు. కొందరు గ్రామ ప్రముఖులు గ్రామఅభివృద్ధి విషయాలపై ఉపన్యాసముల అనంతరం బాలురకు మిఠాయిపంచనైనది. ఇంతటితో కార్యక్రమము ముగించనైనది.

దేవలమ్మ నాగవరం

మా గ్రామము అనగా గ్రామపంచాయతి దేవలమ్మనాగవరములో పంచాయతిరాజ్ వార్షికోత్సవ సందర్భముస పాఠశాల బాలురచే ప్రభాతఫేరి, ఊరేగింపు జరిగెను. ప్రార్థనతో పాఠశాల భవనముముందు శ్రీ బి. లక్ష్మారెడ్డి పంచాయతి కార్యాలయములో శ్రీ వి. నారాయణరెడ్డి సర్పంచ్ జాతీయ పతాకములను ఎగుర వేసిరి.

ఉదయము శ్రీ వి. నారాయణరెడ్డి హరిజనవాడలో ఒక మంచినీటి బావికి శంకుస్థాపన చేయగా స్థానిక పంచాయతి సభ్యులు, ప్రజలు చర్మ పారిశ్రామికసంఘ సభ్యులు మరియు ఉపాధ్యాయులు శ్రమదాన రూపకముగా త్రవ్విరి. తర్వాత యల్లగిరి గ్రామవాసి, పంచాయతిసభ్యుడు శ్రీ రిక్కల సత్తిరెడ్డి దానరూపకముగా 200 గం. భూమిని పాఠశాల భవన నిర్మాణమునకు ఇవ్వగా దాతలు రూ. 140 విరాళము యివ్వడానికి వాగ్దానము చేసిరి. శ్రమదాన పూర్వకముగా భవనపురాదులు తీయబడెను. ఈ కార్యక్రమాలలో శ్రీ యం.లింగయ్య, బి.యల్, డబ్ల్యు పాల్గొనిరి.

గ్రామ పంచాయతి పరియాలోని యల్లగిరి, ఖైరతాపూర్, కొయ్యలగూడ మరియు దేవలమ్మ నాగవరం పాఠశాలల విద్యార్థులందరు ఆటల పోటీలలో పాల్గొనిరి. ఆటల పోటీలను శ్రీ కె. సత్తయ్య ప్రారంభించిరి, సాయంత్రము శ్రీ వి. నారాయణరెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగెను. ఉపాధ్యాయులు మరియు పురప్రముఖులు ఉత్సవముగురించి ఉపన్యసించిరి. సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడెను. గెలిచిన బాలురకు బహుమతులు పంచిరి, బాలురకు తీపి పదార్థములు పంచబడెను.

లింగాల్

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవసందర్భంలో యీ నెల1న లింగాలలోచాలా వైభవముగాఉత్సాహంతో వివిధకార్యక్రమాలు విజయవంతంగా జరిగినవి. ప్రాతఃకాలమునసే స్కూలు మాష్టరు తన స్కూలు పిల్లలతో సహా ప్రభాత్ ఫేరీ చేసినారు. ఉదయం పతాక వందనంతర్వాత స్కూలుపిల్లలకు మిఠాయి పంచబడినది. తర్వాత పిల్లల ఆటల పోటీలు, యువజనుల క్రీడల పోటీలు, వాలీబాల్ మ్యాచ్ జరిగాయి. సాయంత్రం జరిగిన బహిరంగసభకు శ్రీ పుంరామన్న (సర్ పంచ్) అధ్యక్షత వహించి గెలుపొందిన పిల్లలకు యువజనులకు బహుమతులు పంచినారు.

నర్సంపేట

నర్సంపేటలో నవంబర్ 1న ఆంధ్ర అవతరణ దినవార్షికోత్సవ శుభసందర్భమున "మిత్రమండలి" సమావేశము, స్థానిక బేసిక్ శిక్షణాలయంలో జరిగినది. ఈకార్యక్రమమునకు బేసిక్ శిక్షణాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ నారాయణస్వామి, టి. దుర్గయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్వర్యము వహించారు.

శ్రీ మురళీమోహన్, రాజరత్నం మొదలుగాగల ఉపాధ్యాయ కవులు, విద్యార్థి కవులు, 24 గురు తమగేయములను, పద్యములను, కథలను, గీతములను వినిపించిరి.

ప్రధానోపాధ్యాయులిద్దరు తమ అమూల్యసందేశములను వెలువరించిరి.

కార్యక్రమ వ్యాఖ్యాత స్థానిక ఉన్నత పాఠశాల పండితులు శ్రీ కె. వేంకటాచార్యులు, సమావేశమునకు నిర్వాహకత్వం వహించారు. మిత్రమండలి ఉద్దేశ్యములు వివరింపబడిన తరువాత, కృతజ్ఞతలతో జయధ్వానములతో సభ ముగిసినది.

కానుకుంట

కానుకుంట గ్రామములో ఆంధ్ర ప్రదేశ్ అవతరణ ద్వితీయ పంచాయతీ రాజ్య వార్షికోత్సవము యీ నెల 1 న విజయవంతముగానిర్వహింపబడ్డాయి. ఉదయము విద్యార్థులుని యువకులచేత ప్రభాతఫేరి ఊరేగింపు తీయబడినది. గృహాలన్నీ పర్వది, శోభలచే అలరారినవి. శ్రమదానముగా మురికి గుంటల పూడ్చేపని ప్రారంభించబడినది. మధ్యాహ్నము ఆటలపోటీలు జరిగినవి. విద్యార్థులకు మిఠాయి, పెద్దలకు అల్పాహార విందు యివ్వనయినది.

రాత్రి 7 గంటలకు శ్రీ ఈ విఠల్ రెడ్డి సర్ పంచు గారిఅధ్యక్షతతో బహిరంగసభజరిగినది. శ్రీ గాండ్లవీరయ్య (మాజీ సర్ పంచ్) సభను ప్రారంభించిరి.

ఆపిదప శ్రీ ఈ. విఠల్ రెడ్డి సర్ పంచ్‌చే బహుమతి ప్రదానము జరిగినది. గృహాలంకరణకు ప్రత్యేక బహుమతులు యివ్వబడినవి.

వివిధ ప్రాంతాలలో

జనగామ తాలూకా నాగపూరు గ్రామములోను, ఆదిలాబాదు జిల్లాకు చెందిన అన్నిపంచాయతీసమితులలోను ఇబ్రాహింపట్నం తాలూకా బొప్పాలగ్రామంలోను, నిజామాబాదు జిల్లాలోని జాన్కంపేట, అమీనాపూర్ గ్రామాలందు పర్గి తాలూకాకు చెందిన సుల్తానాపూర్‌లోను, కరీంనగర్ జిల్లా ములకనూరులోను, హైద్రాబాదులోని ముషీరాబాదులోను, కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట సమితికి చెందిన గ్రామాలలోను జయంతి త్రయ ఉత్సవాల సందర్భములో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

నగర వార్తలు

విజయ గ్రంథాలయం ఎన్నికలు

విజయ గ్రంథాలయము (లాల్ దర్వాజ) సర్వసభ్య సమావేశము గత మంగళవారము నాడు జరిగి గ్రంథాలయమునకు నూతన సంవత్సరమునకై ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడినది:

సలహాదారులు శ్రీయుతులు బి. వెంకటస్వామి, అధ్యక్షుడు రాజపాల్ (పురపాలక సభ్యులు), ఉపాధ్యక్షులు ఆర్. ధనంజయ్యగౌడ్, కార్యదర్శి కె. లక్ష్మి నరసయ్య, సహాయ కార్యదర్శులు ఎస్. నరసింహాచారి, సుదర్శన్, కోశాధ్యక్షులు కె. మురళిమోహన్.

దూదుబావులీ నవయువక

మండలి ప్రారంభోత్సవము 11 నవంబరు సాయంత్రం 6 గంటలకు మహావీర్ నగర్ (మహారాజ్‌గంజ్) లో హైద్రాబాదు మేయరు శ్రీరాం మూర్తి నాయుడుచే జరుపబడును.

ఈక్వెడార్‌కు నూతనాధ్యక్షుడు

క్విటో, నవంబర్ 10

ఈక్వెడార్ నూతనాధ్యక్షుడుగా కార్లోస్ జూలియో ఆర్రోమెనా మోన్రో నిన్న ప్రమాణ స్వీకారము కావించాడు. మాజీఅధ్యక్షుడు జూన్ వెలాస్కో ఇబార్రా అధికారములో ఉండవలసి ఉన్న రెండు సంవత్సరాల 9 మాసాలూ యీ నూతనాధ్యక్షుడు అధికారములో ఉంటాడు

8 వ సంయుక్త వారము!

టానీవాకర్స్ వారి

వాంటెడ్

తా॥ సయీదాఖాన్, జానీవాకర్, టానీవాకర్, విజైకుమార్, హెలెన్.

రాయల్ హైద్రాబాద్ — ప్రకాష్ మంగల్ హాట్

ఆటలు: 3-15, 6-15, 9-30

ప్రభాత్ - నాంపేడ్

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి

ఆర్. కె. ఫిలిమ్సు:

ఆవారా

తా: రాజ్‌కపూర్, నర్గిస్, పృథ్వీరాజ్‌కపూర్.

అజంతా

సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-15, 9-30

టెండర్ నోటీసు

1500 టన్నుల ఎండు కట్టెలు సప్లయిచేయడానికై సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. షరతులు, నిబంధనలను కార్యాలయం పనిచేయు వేళల్లో దిగువ సంతకం చేసినవారినుండి పొందవచ్చును. టెండర్లు మేనేజింగ్ డైరెక్టర్, ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్-ఎ. పి. చిరునామాకు 1961 నవంబరు 16 వ తేదీ మధ్యాహ్నం 1 గంట లోగా అందునట్లు పంపవలెను. రు. 1500 నగదుకాని "గుడ్ ఫర్ పేమెంట్" అని బ్యాంకువారు సర్టిఫై చేసిన చెక్కుగాని మా టెండర్ నిబంధనల ననుసరించి టెండరుతోపాటు అందజేయవలెను.

టెండర్ రేటు ఎఫ్. ఓ. ఆర్. షక్కర్‌నగర్‌కు మాత్రమే ఉండాలి.

డెలివరీ: 1961 నవంబరు, డిసెంబరు, 1962 జనవరి నెలల్లో నెలవారీగా సమాన మొత్తాలుగా 1500 టన్నుల కట్టెలు జనవరి 31 లోగా అందజేయబడాలి. తగినంతగా కట్టెలస్టాకు ఉన్నట్లు లేదా ప్రభుత్వ వేలంలో అడవుల్లో కోపులుకొని ఉన్నట్లు టెండరుదార్లు ఋజువుపరచవలసి ఉంటుంది.

ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్-ఎ. పి. } పర్చేజి ఆఫీసర్, ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

నేడు, రేపు మాత్రమే

రాజశ్రీ పిక్చర్స్

శభాష్ రాముడు

(తెలుగు)

2 రోజులు మాత్రమే

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, కాంతారావు, ఆర్. నాగేశ్వరరావు, దేవిక, గిరిజ, ఎమ్. ఎన్. రాజం.

దర్శకత్వం:- సి. ఎస్. రావు — సంగీతం:- ఘంటసాల

అశోక్ - హైదరాబాదు

ఆటలు: 2-30, 6-0, మరియు 9-30

13-11-61 నుండి "అభిమానం"

నేటి రాత్రి — నేటి రాత్రి.

ఇంపైన పాటలు సొంపైన నృత్యములతో మిమ్ముల ఆకర్షించి ఆనందపరచు అద్భుత చిత్రము

కమల్ బ్రదర్స్

అనుమానం తెలుగు

తా: పద్మిని, శివాజీగణేశన్, ఎమ్. ఎన్. రాజం.

దర్శకత్వం:- కృష్ణన్ పంజు. — మాటలు, పాటలు:- అనిశెట్టి.

ఒకేపర్యాయం:

ప్రభాత్ - హైద్రాబాద్ — చిత్రా - సికింద్రాబాద్

ప్రతి రోజు మూడు ఆటలు 2-45, 6-15, 9-30.

లక్ష్మి వరంగల్ — తీరందాజ్ కరీంనగర్ — హనుమాన్ మహబూబ్‌నగర్ — రాజరామేశ్వర్ నిర్మల్

—కర్నాటక ఫిలిమ్స్ లిమిటెడ్, సికింద్రాబాద్ ద్వారా విడుదల

దిగుమతి అయినవి
జైంట్ టైర్లు
సైజు:
780×20×10 PLY
825×20×12 PLY
డీలర్లు, కొనుగోనుదార్లకు మాత్రమే తగ్గింపు ధరలు
సంప్రదించండి:
GENERAL INDUSTRIAL STORES SUPPLY Co., PRIVATE LTD.,
Readymoney Mansion, 43, Veer Nariman Road BOMBAY-1.

నేడే చూడండి!
థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి.
సిటిజన్స్ ఫిలిమ్స్ వారి:
గంగా జమున
(టెక్నికలర్)

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, నాసిర్ ఖాన్, కన్హయ్యాలాల్, అన్వర్ హుస్సేన్, లీలా చిట్నీస్, బేబీ నాజ్, రామ్‌కుమార్, ఆకాశ్‌దీప్, బేబీఅరుణ, పర్వీన్‌పంత్, హెలెన్.
ప్యాలెస్ హైద్రాబాద్. కమల్ చాదర్‌ఘాట్
ప్యారడైజ్ - సికింద్రాబాద్.
నేడు, రేపు 4 ఆటలు:
12-15, 3-15, 6-30, 9-45 గం॥
సోమవారం 13-11-61నుంచి మూడు థియేటర్లలో 3-15కు మ్యాట్నీగలదు.
ఎడ్వాన్సు బుకింగ్: పగలు 10 నుండి 1 గం॥ వరకు, తిరిగి మా మూలు ఆటల సమయాలలోను గలదు.
డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిలిమ్స్, 153, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

2 వ సంయుక్త వారం
శ్రావ్యమైన పాటలు, సొంపైన నృత్యములతోనిండిన మహత్తర పౌరాణిక గాథ.
జూపిటర్స్:
శ్రీ కన్యకాపరమేశ్వరి మాహాత్మ్యం

తా: శివాజీగణేశన్, పద్మిని, నంబియార్, టి. ఆర్. రాజకుమారి.
రాహత్ మహల్ - ముషీరాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30 గం॥
శ్రీనివాస్ పిక్చర్ పాలెస్ — వరంగల్
— రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and Publishedby N Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd the Golkonda Printing Press Hyderabad A.P

పెంబట్ల కోనాపురం యువకుల ముందంజ

(ప్ర. వి)

జగిత్యాల, నవంబర్ 10

జగిత్యాల తాలూకా పెంబట్ల కోనాపురం గ్రామ యువకులు రెండు మైళ్ళవరకు రోడ్డు వేసుకున్నారు. రాత్రి పాఠశాలకూడా ఒకటి నడుపుతున్నారు అందుకు ప్రత్యేకముగా ఒక టీచరును నియమించారు. ఒక పెట్రోమాక్స్ కూడా తెచ్చారు. యువకులంతా వెనుకబడ్డ తరగతులకు చెందినవారు శ్రమజీవులు పంచాయతీకమిటీ తగుశ్రద్ధ తీసుకోనందున ఈ యువకులే ముందుకువచ్చి సమాజాభివృద్ధి కార్యక్రమములు చేపట్టుతున్నారు.

శ్రీ కె. రామకృష్ణయ్య, శ్రీ వి. రామకృష్ణయ్యలప్రోత్సాహముతో ఈ యువకులు సాంఘిక సేవా సహకార సంఘము స్థాపించుకొని రిజిస్ట్రేషన్ కొరకు జిల్లాసహకార శాఖాధికారికి దరఖాస్తుకూడా పంపుకున్నారు.

రేచపల్లిగ్రామములో పంచాయతీ రాజ్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భమున శ్రీ ఏ. మోహన్‌రెడ్డి (సర్పంచ్) నాయకత్వాన ఐదువందల మంది గ్రామప్రజలు తమచెరువుకట్టపై గల చెట్లుచేనుల నరికివేసి శిథిలావస్థలో ఉన్న చెరువుకట్టను పునర్నిర్మించడంతో ప్రభుత్వానికి ఎంతో సాయపడ్డారు.

—...

గద్వాల ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం ఎన్నికలు

(మా.వి)

గద్వాల, నవం 10

ఈనెల 5వ తేదీన గద్వాలలోఉపాధ్యాయ సంఘం వారు మహబూబ్ నగర్ ఉపాధ్యాయసమితి అధ్యక్షులు శ్రీ బి. జానకిరాం అధ్యక్షతన సమావేశమై ఉపాధ్యాయుల జీతములూ స్కేళ్ళూ వానివైఖరులూ, ఉపాధ్యాయుల వృత్తిబాధ్యతలూగురించి చర్చించారు. సమాజంలో ఉపాధ్యాయుని స్థానమును గురించి మహబూబ్‌నగర్ ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ ఏ.బి. సుల్తాన్ ప్రసంగించారు.

1961-62 వ సంవత్సరమునకు జరిగిన ఎన్నికలలో ఈక్రిందివారుగద్వాల ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు:

గోపాలరావు (అధ్యక్షులు), కె. గ్యాలయ్య (ఉపాధ్యక్షులు), యం. రాజగోపాలాచార్యులు (కార్యదర్శి), సత్యనారాయణ (సంయుక్త కార్యదర్శి), జి. సోమసుందరరావు (కోశాధికారి), శంకరయ్య, (కార్యాలయ కార్యదర్శి), యం.యన్. రంగాచార్యులు (కార్య నిర్వహణ సందేశకర్త)

—

పంచాయత్ రాజ్ సందర్భంగా ఆదిలాబాదు కలెక్టర్ పర్యటన

ఆదిలాబాదు, నవం 10

పంచాయత్‌రాజ్ ఉత్సవాల సందర్భంగా ఆదిలాబాదుజిల్లా కలెక్టర్ పున్నారి, కోదాటి, సుంకడి గ్రామాలను సందర్శించారు. పున్నారిలో కలెక్టర్ కంపోస్టుగుంటలను పరిశీలించుటేగాక పిల్లలకు పాలనుపంచారు. వివిధ సమస్యలనుగూర్చి పంచువులతో చర్చించారు. కోదాటిలో జొన్నచేళ్ళను, మురుగు కాలువలను, రోడ్లను ఆయన చూచారు. సుంకిడిలో ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ అధికార వికేంద్రీకరణ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. సాయంత్రము లోగా మావలగ్రామాన్ని కూడ దర్శించారు.

కోమటిపల్లి, చినముప్పారం, బండరావిరాల గ్రామాలనుండి కమ్యూనిస్టుల రాజీనామాలు

(ప్ర.వి.)

మానుకోట, నవం 10

మానుకోట తాలూకా కోమటిపల్లి గ్రామ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సామబిచ్చమయ్య సానుభూతి పరులు శ్రీ వి. రంగాచారి పార్టీకి రాజీనామా ఇస్తూ ఒక ప్రకటన చేశారు.

గ్రామ పంచాయతి సర్‌పంచ్ తాము కమ్యూనిస్టు పార్టీలోవుండి ప్రజలకు ఏలాంటిసేవ జేయలేక పోతున్నామని వారిరువురూ తమ రాజీనామా ప్రకటనలో పేర్కొన్నారు.

మానుకోట తాలూకాలోని చిన్నముప్పవరం గ్రామకమ్యూనిస్టు పార్టీ సభ్యుడు, కార్యకర్తయగు శ్రీ రాయిల లచ్చయ్య కూడా పార్టీకి రాజీనామా నిచ్చారు. శ్రీ లచ్చయ్య 14 సంవత్సరములనుండి కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యమున ప్రజాసమస్యలలో పాల్గొని పనిచేసిన వ్యక్తి. కాని ప్రజా సౌకర్యములు యేమియు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యమునచేయలేకపోయాననిపశ్చాత్తాపం ప్రకటిస్తూ ఆయన కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వమునకు రాజీనామా చేశారు. రాజకీయ ఆర్థిక సాంఘిక పరిస్థితులదృష్ట్యా ఆయన కాంగ్రెస్ ఆధ్వర్యమున ప్రజాసమస్యలలో పాల్గొని పనిచేయుటకు నిర్ణయించుకున్నారు. ఆయనతాలూకాకాంగ్రెస్ కమిటీకి సభ్యత్వానికై దరఖాస్తు పెట్టారు.

బండరావిరాల గ్రామంనుండి పార్టీకి రాజీనామాలు

హైద్రాబాదుజిల్లా పర్కిశాలూకా బండరావిరాలలోకూడా కమ్యూనిస్టు పార్టీప్రముఖ మెంబర్లు 12 మంది రాజీనామాలుచేశారు. వారు కాంగ్రెసులో చేరుటకుగానుదరఖాస్తులు పెట్టుకున్నారు. గ్రామ కాంగ్రెసు కమిటీ వారు, ఈమెంబర్ల దరఖాస్తులను పరిశీలించి కాంగ్రెసు సంస్థలో ప్రాథమిక సభ్యులుగా చేరుటకు అంగీకరించారు. పార్టీ నుండి రాజీనామాలు చేసినవారువీరు.

చింతలమల్లారెడ్డి, కరెడ్లబుచ్చయ్య కరెడ్ల లక్ష్మారెడ్డి, కరెడ్ల నార్సింహారెడ్డి, కరెడ్ల వెంకయ్య. దంతూరి యెల్లయ్య,కవాడి బుచ్చిరెడ్డి, చింతల భిక్షపతి రెడ్డి, కరెడ్ల రామయ్య, కరెడ్ల వెంకయ్య, కుమ్మరిరాములు, బాకలి నర్సింహ.

—

'మొగలే ఆజం' సినిమా ప్రదర్శనకు రంగూన్ హిందువుల అభ్యంతరం

సినిమాహాలువద్ద ప్రదర్శకులపై కాల్పులు, ఒకరికిగాయాలు

రంగూన్, నవం 10

స్థానిక సినిమాహాలులో "మొగలే ఆజం" సినిమా ప్రదర్శనకు వ్యతిరేకిస్తూ గతరాత్రి 200మంది గుమిగూడి అల్లర్లుచేయప్రయత్నించగా పోలీసులు వారిని చెదరగొట్టడానికి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఫలితంగా ఒక భారతీయునికి గాయాలుతగిలినట్లు తెలుస్తున్నది.

నిన్న ఉదయం ఈసినిమాపట్ల ఆందోళన సందర్భంగా హిందువులు, ముస్లిములు ఘర్షణపడి 30 మందికి గాయాలు తగిలిన విషయం పాఠకులెరిగినదే.

గతరాత్రి తిరిగిహిందువులు సినిమా హాలువద్ద జేరి "మొగలే ఆజం" సినిమాను ప్రదర్శించరాదని అల్లరిప్రారంభించారు పోలీసులురాగా మూకలు వారిపై రాళ్ళు రువ్వారు. చివరకు పోలీసులు కాల్పులు జరిపారు.

స్థానిక భారత రాయబార కార్యాలయం నుండి గత సాయంత్రం ఒక ప్రకటన వెలువడింది. మొగలే ఆజం చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించడానికి అనుగుణమైనదని ఇండియాలోని సెన్సార్ బోర్డు ఆమోదించినది కాబట్టి ఆచిత్ర ప్రదర్శనకు బర్మాలోని హిందువులు అభ్యంతరం పెట్టడం భావ్యంకాదనీ ఏవైనా ఆక్షేపణలు ఉంటే ఇండియాలోని సెన్సార్ బోర్డుకు తెలుపడం అఖిలషణీయమనీ ఆ ప్రకటనలో ఉంది. ప్రదర్శనలలో పాల్గొనుటకూడా భారతీయులు బర్మా ప్రభుత్వ నిర్ణయానుసారం ప్రవర్తించాల్సిందిగా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేయబడింది.

బర్మాహోంమంత్రి డా॥ఇ.మౌంగ్ కల్లోల ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన పోలీసు అధికారులతో కూడా చర్చించారు. పరిస్థితిని తీవ్రపరిచేవాతావేమీ వ్రాయవద్దని పోలీసు కమీషనర్ స్థానిక ఉర్దూ, హిందీ తమిళ పత్రికల సంపాదకుల్ని సమావేశపరచి విజ్ఞప్తి చేశారు.

గతరాత్రి కొందరు దుండగులు "తొండన్" అను తమిళ దినపత్రిక కార్యాలయంమీద దాడిచేయగా ఇరువురు గాయపడినారు. పోలీసులు ఇప్పుడా పత్రిక కార్యాలయానికి కాపలా నిలిచి ఉన్నారు.

ప్రేలుడు ప్రమాదాలకు ఇద్దరి మృతి

హైద్రాబాద్ నవంబర్ 10

గుంటూరు లాలాపేటవాస్తవ్యుడు శ్రీస్వామి చినపల వెంకయ్య యీనెల 7 వ తేదీ నప్రేలుడుప్రమాదంలో మరణించాడు. శ్రీ వెంకయ్య బాణాసంచా తయారుచేసే నిమిత్తం కొన్ని ప్రేలుడు పదార్థాలను ఇంట్లో ఒక రాతిపై చూర్ణంగా నసూరుతున్నసందర్భంలో ప్రేలుడు సంభవించి అతని శరీరమంతా కాలినట్టూ, రక్తస్రావం విపరీతంగా జరిగినట్టూ తెలుస్తున్నది. అదే సమయంలో ఆ సమీపములోని వసిస్తున్న 11 సంవత్సరాల ఒకబాలుడు అక్కడికివెళ్లటం వల్ల అతనికికూడా గాయాలు తగిలినవి. వారిద్దరినీ గుంటూరు ప్రభుత్వ సాధారణఆస్పత్రిలో చికిత్సకుతీర్చారు కాని మొదటివ్యక్తి శ్రీ స్వామి వెంకయ్య గాయాల మూలముగా చనిపోయాడు.

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా ఆదురుగ్రామతాతపురస్తుడు శ్రీ విజ్జపు రామకృష్ణమూర్తి (80 సంవత్సరాలు) యీ నెల 5 వ తేదీన ప్రేలుడు ప్రమాదంలో మృతి చెందినట్టుతెలియవచ్చింది. అతనుఏవో రాసాయనిక పదార్థాలను చూర్ణం చేస్తుండగా యీప్రమాదం తటస్థించినట్టుతెలుస్తున్నది. విజ్జపుకొండ, విజ్జపు సత్యనారాయణ గుప్త అనే మరో ఇద్దరు వ్యక్తులకు యీ ప్రమాదంలో స్వల్పంగా గాయాలుతగిలినవి. వీరిలో ఒకరిని రాజోలు ప్రభుత్వఆసుపత్రిలో చికిత్సకు దేర్పించారు.

...—

కార్మిక సంఘాల నమోదు

హైద్రాబాద్, నవం 9

శ్రీసర్వరాయ పంచదార మిల్లు పనివారల సంఘం (-సూర్యాపేట, తూ.గో. జిల్లా-) కార్మికసంఘాలచట్టం క్రింద నమోదైంది. శ్రీ బి.తమ్మయ్య, శ్రీ వి. ఆదినారాయణగారలు దీనికి అధ్యక్ష,కార్యదర్శులు.

కాకాస్టిల్ ప్రొడక్ట్స్ వర్కర్స్ సంఘం (-రామవరప్పాడు, విజయవాడ-3-) కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదైంది. శ్రీ జి. రాజారావు ఎం.ఎల్.సి. శ్రీ కె. వెంకటేశ్వరరావు గారలు దీనికి అధ్యక్ష, కార్యదర్శులుగా ఉన్నారు.

బంగారు, వెండి వస్తువులకొట్టు పనివారలసంఘం (-గుండువారివీధి, రాజమండ్రి-) కార్మికసంఘాలచట్టం క్రింద నమోదైంది. శ్రీ వి.గోవిందాచారి, శ్రీ కె.ఉమామహేశ్వర్ రావు, దీనికి అధ్యక్ష, కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

—

మేడ్చెల్‌లో నవంబర్ 14 న పిల్లలర్యాలీ

హైద్రాబాదు, నవంబరు 10

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని మేడ్చెల్ పోలీస్ మైదానంలో పిల్లలర్యాలీ యేర్పాటు చేయబడును. ప్రాతిపదిక శిక్షణ పాఠశాలనుండి అంతకుముందు ఊరేగింపు తీయబడును.

నవంబర్ 14న ఉదయం 11 గంటలకు ర్యాలీ జరుగుతుంది. ఆతర్వాత జరుగు బహిరంగసభలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీఎస్. సంజీవరెడ్డి, శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, డా॥ చన్నారెడ్డి పాల్గొంటారు.

—

సిర్‌సిల్క్ ఫ్యాక్టరీ వర్కర్స్ కమిటీ ఎన్నికలు

హైద్రాబాదు, నవం 10

సిర్‌సిల్క్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ వర్కర్స్ కమిటీ ఎన్నికలు గత సోమవారం కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహింపబడినవి. శ్రీయుతులు పి.భాస్కరరావు, కె.ఆర్ చన్నయ్య. శివరాం, అబ్దుల్లా, కె.వి.ఎస్. నారాయణ, సారంగ్‌రాజ్, అబ్రహ్ అలీ, షేక్‌మీరాన్ అను ఎనమండుగురు రాజమల్లు వర్గీయులు ఎన్నుకోబడినారు. తొమ్మిదిన్నల్లో శ్రీ సంజీవరెడ్డి వర్గానికి 12 శాతం ఓట్లు మాత్రమే వచ్చినవట.

సిర్‌సిల్క్ ఫ్యాక్టరీ కార్మికులు 2100 మంది శ్రీ రాజమల్లు, శ్రీగోవింద సింగ్ నాయకత్వంలోను సిర్‌పూర్ పేపర్‌మిల్స్ కార్మికులు 1900 మంది శ్రీ సంజీవరెడ్డి నాయకత్వంలోను వున్నారు. పైవర్కర్ కమిటీ సభ్యుల ఎన్నికలనుబట్టి చూడగా శ్రీ సంజీవరెడ్డి వర్గమునకు ప్రాధాన్యం తగ్గిందని రూఢి యగుచున్నది

అమెరికాలో రిసెర్చి పథకాలకు ప్రాధాన్యం

హార్వర్డు యూనివర్సిటీ ప్రెసిడెంటు డా.ప్యూసే వివరణ

[మా. వి]

హైదరాబాదు, నవం 10

అమెరికాలో విశ్వవిద్యాలయాల మీద ప్రభుత్వ అజ్ఞాయపీ ఏమీ ఉండదనీ శాస్త్రరంగములో రిసెర్చి పథకాలకు మాత్రము ప్రభుత్వము ధనసహాయము చేస్తుందనీ హార్వర్డు యూనివర్సిటీ అధ్యక్షుడు డా॥ నాథన్ ఎం. ప్యూసే ఈ ఉదయము విలేఖరుల గోష్ఠిలో తెలిపాడు.

యూనివర్సిటీ కోర్సుల్లో గాని యూనివర్సిటీకి తెప్పించే సారస్వతములో గాని కమ్యూనిస్టు వ్యతిరేక దృక్పథము ప్రత్యేకముగా అమలు పరచబడడము అంటూలేదని కూడా డా. ప్యూసే తెలిపాడు. తమ యూనివర్సిటీ లైబ్రరీలో 60 లక్షల గ్రంథాలున్నాయనీ వాటిలో 65 శాతము గ్రంథాలు ఆంగ్లభాషేతరమైనవేనని ఆయన ప్రస్తావించి అమెరికా యూనివర్సిటీల్లో రిసెర్చి పథకాలకు అధిక ప్రాధాన్యము ఇవ్వబడుతుందన్నాడు. జర్నలిజం తరగతులంటూ తరగతులేకపోయినప్పటికి యూనివర్సిటీలోకి వచ్చి అక్కడి సౌకర్యాల్ని వినియోగించుకోంటూ జర్నలిస్టులు తమ రంగములో రిసెర్చి జరుపుకోడానికి హార్వర్డు యూనివర్సిటీలో సౌకర్యాలున్నాయని డా. ప్యూసే వెల్లడించాడు.

అమెరికన్ విద్యార్థులు పొలిటికల్ క్లబ్‌లు ఏర్పాటు చేసుకొని రాజకీయాలు చర్చించుకుంటారే గాని దైనందిన రాజకీయాలలో పాల్గొనరనీ జనరల్ ఎన్నికల సందర్భంగా వారు కూడా తమ ఉత్సాహాన్ని ప్రదర్శించడము కద్దుఅనీ అయితే రంగు జాతుల విచక్షణను తొలగద్రోయడానికి విద్యార్థులు కృషి చేస్తుంటారనీ డా. ప్యూసే పేర్కొన్నాడు.

డా. ప్యూసే కలకత్తా, మద్రాసు విశ్వవిద్యాలయాలను సందర్శించి ఇక్కడికి వచ్చాడు. ఆయన నేడు ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించాడు. రేపు బొంబాయి వెళ్ళి అక్కడనుండి కాశీ హిందూ యూనివర్సిటీని చూసి ఢిల్లీ వెళ్ళుతారు. ఆయనవెంట హార్వర్డు కాలేజి ఫెలో, న్యూయార్క్ లాయర్ అగు ఆర్. కిత్‌కేన్ కూడా పర్యటిస్తున్నాడు.

—...

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, నవంబర్ 10

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	57-00 60-80
గుజ్జలు	61-50 64-00
నెం 19 నెంబర్లు	52-00 60-00
దొడ్డు బియ్యం	49-00 51-50
గర్కలు	52-00 54-00
వానకరాంలు	52-00 68-50
బంగారుతీగెలు	66-50 68-50
గొట్టెబియ్యం	44-00 48-00
24 నెంబర్లు	68-00 71-00
ఎస్.కె.కె. బియ్యం	68-00 70-50
కొత్తసాంబర్లు	70-00 81-00
పాతసాంబర్లు	71-00 81-50
కుసుమ బియ్యం	61-50 68-00
పచ్చజొన్నలు	25-00 29-00
చట్టిజొన్నలు	88-00 85-50
తెల్లజొన్నలు	87-00 41-00
వసువు	128-00 127-00
కందులు పెద్దవి	45-00 47-50
కందులు చిన్నవి	88-00 40-00
మినుములు	54-50 57-00
సెనగలు	45-00 49-00
పెసలు	36-00 40-00
పులవలు	80-00 80-50
తెల్లం	29-00 42-00
మిరపకాయలు	85-00 180-00
చింతపండు	80-00 116-00
వుల్లిగడ్డ	25-00 90-00
యెల్లిగడ్డ	95-00 105-00
తెల్ల నువ్వులు	95-00 108-00
ఆముదాలు	59-00 60-00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	44-00 48-00
యిలాతిపల్కు పెద్దది	104-00 109-00
యిలాతిపల్కు సం॥15	68-00 70-00
బన్సిగోధుమలు	60-00 64-00
శర్‌బతి గోధుమలు	50-00 56-00
పత్తిగింజలు	29-00 34-00
కందిపప్పు పెద్దది	70-00 72-00
కందిపప్పు చిన్నది.	60-00 62-00
సెనగపప్పు	54-00 57-00
మినుపపప్పు	75-00 77-00
పెసరపప్పు	55-00 57-00
వల్కునూనె 10 కిలో	17-75
కల్నిపిండి	28-75 24-00
అనుములు	86-0-0 89-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము.

లేఖావళి

బాల సాహిత్యంలో భాగోతం

ఆర్యా!

బాల సాహిత్యం పేరుమీద నగరంలో ఒక భాగోతం జరుగుతూంది. దాంట్లో పాత్రలేగాని ప్రేక్షకులు ఉండరాదని నిర్వాహకుల ఉద్దేశంలా ప్రత్యక్షంగా కనిపిస్తూంది. బాలసాహిత్య రచయితలకు శిక్షణ ఇవ్వడానికి ఏదో ఏర్పాటు జరిగినట్లూ అందులో బోలెడు గూడుపుఠాణీ ఉన్నట్లు తెలియవచ్చింది. అది అలా ఉంచండి. 10-11-61న పాలుర కోసం ప్రచురింపబడిన పుస్తకాల ప్రదర్శనం ఒకటి ఎవరికీ తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని సిటీ కాలేజి చీకటి కొట్లో ప్రారంభించబడింది. ఆ కార్యక్రమాన్ని గురించి ప్రముఖ పత్రికల్లో వేసిలోనూ కనిపించక పోయినా ఆ విషయంలో ఆసక్తిగల వాళ్ళం కావడాన కార్యక్రమం తెలుసుకొని సిటీ కాలేజిలోని చీకటిగది ప్రదర్శనకు చేరాం.

పుస్తకాలు ఇప్పటికి ప్రచురించినవన్నీ లేకపోవడం అలా ఉండగా రెండే రెండు ప్రచురణ సంస్థల ప్రచారంలా కనిపించింది. ఆ ప్రచురణ కర్తల పుస్తకాలు పాలురకు సంబంధించినవి అయినా కాకున్నా ప్రదర్శించబడినాయి. ఉదాహరణకు "పరమాణువు-దానికథ" సుమారు మూడు వందల పేజీల చిన్నపైపు పుస్తకం ఇలాంటివి ఇంకా చాల ఉన్నాయి. వాటన్నింటినీ పేర్కొనడం అనవసరం. ఒకసారి వెళ్ళిచూడండి మన పాలురు ఎంత మహద్గ్రంథాలు చదివేవారో తెలిపోతుంది.

నిర్వాహకులు ఇచ్చిన ఆహ్వానంలో ప్రదర్శనం సాయంకాలం 5 నుంచి 8 గంటల వరకు తెరిచిఉంటుందని పేర్కొనబడింది. ఆ ప్రదర్శనకు నిర్వాహకులు కాక మేము ముగ్గురం మాత్రమే వెళ్ళాం. ఆసక్తిగల వాళ్లం కాబట్టి కాస్త శ్రద్ధగా పుస్తకాలు చూస్తున్నాం. ఈ లోగా ఒక బంట్రోతు లైటు ఆర్పేశాడు. అప్పటికి 6.30 మాత్రమే అయిందంటే నమ్మండి! అక్కడే నిర్వాహకుల్లో ఒకర్ని మరో పది నిముషాలుంచండి దయతో అని విన్నవించుకున్నాం. రేపు ప్రదర్శనం తెరిచే ఉంటుంది చూడవచ్చు అన్నారు నిర్మొహమాటంగా.

పిల్లల పుస్తకాల ప్రదర్శనం ఏర్పాటు చేయడం చాల మంచి కార్యం. అయితే నిర్వాహకులువాటిని మనస్ఫూర్తిగా నిర్వహించాలని మనవి.

డి. రంగాచార్య

హైద్రాబాద్, 10-11-61.

—

పారిశ్రామిక వివాదా

హైద్రాబాద్, నవం 10

కర్నూలులోని మీనాక్షి భవన్ యజమానులకూ, బాబూరావు అనే పనివానికీ మధ్యఅతనిని పని నుంచి తొలగించినవిషయంలో ఏర్పడిన వివాదం పరిష్కారార్థమై గుంటూరులోని కార్మికవివాదాల న్యాయ స్థానానికి నివేదించబడినది. ఈ వ్యవహారంలో కర్నూలుహోటలు పనివారల సంఘం శ్రీ బాబూరావుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

శ్రీమతి గంగుల చిన్నమ్మకూ నిజామాబాదు సాహెబీవర్క్స్ యజమానులకూ మధ్య ఆమెను పని లోనుంచి తొలగించిన విషయంలో ఏర్పడినవివాదం పరిష్కారార్థం హైద్రాబాద్ లోని కార్మికవివాదాల న్యాయ స్థానానికి నివేదించబడినది. ఈ వ్యవహారంలో నిజామాబాదు మజ్దూరు సంఘం శ్రీమతి చిన్నమ్మకుప్రాతినిధ్యం వహిస్తున్నది.

గుంటూరు సెయింట్ జోసఫ్ కాన్వెంటు, ఆస్పత్రులపనివారికీ యజమానులకు మధ్య కొందరు పనివారిని తొలగించినవిషయంలో ఏర్పడిన వివాదం పరిష్కారంకొరకు గుంటూరులోని కార్మికవివాదాల న్యాయస్థానానికి నివేదించబడింది.

గుంటూరు కృష్ణా మర్చెంటైల్ బియ్యపుమిల్లు యజమానులకూ పనివారికి మధ్య ఒక పనివానినితొలగించినందుకుగాను ఏర్పడినవివాదంతీర్పు నిమిత్తం పైనపేర్కొన్న న్యాయస్థానానికి నివేదించబడినది.

—

మాజీ అమెరికా రాయబారికి 80 సంవత్సరాల ఖైదుశిక్ష

వాషింగ్‌టన్, నవం 10

పోలెండ్‌లోని కమ్యూనిస్టుఏజంట్లకు అమెరికా రహస్య సమాచారాల్ని అందించాడన్న నేరానికి ఇర్వింగ్ స్కార్బెక్ అను మాజీ అమెరికా రాయబారికి 80 సంవత్సరాల ఖైదుశిక్ష విధించారు. స్కార్బెక్ వార్సాలోఅమెరికా రాయబారిగా ఉండేవాడు.

చిత్ర సమీక్ష:

గంగాజమునా

దిలీప్‌కుమార్ సమర్పించిన సిటిజన్స్ ఫిలిమ్సువారి "గంగాజమున" హిందీ చిత్రం శుక్రవారంనాడు బంటనగరాలలోని (ప్యారడైజ్, ప్యాలెస్, కమల్) థియేటర్లలో సంగీతాఫిలిమ్స్ ద్వారా విడుదలైనది. ఈచిత్రానికి స్వయంగా శ్రీ దిలీప్‌కుమార్ కథ వ్రాశాడు. దీని దర్శకులు నితిన్‌బోస్ పత్రికా ప్రతినిధులకు ఆహూతులకు ప్యాలెస్ థియేటర్‌లో ఈచిత్రంశుక్రవారం చూపబడినది.

ఈచిత్రం ముఖ్యంగా విభిన్న భావాలుగల అన్నదమ్ముల సంఘర్షణకు సంబంధించినది. దీనిలో దిలీప్‌కుమార్, వైజయంతీమాల ప్రధాన భూమికలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలలో కనపడే కల్లాకపటమెరుగని ఆమాయికత్వము అన్నదమ్ముల దృక్పథాలు వేరైనా వారిలోవుండే సోదరప్రేమ, పల్లెటి దిక్కులలోని ప్రేయసీప్రియుల ప్రణయం సన్నివేశాలు చిత్రాన్ని తీలకించిన ప్రేక్షకులను తన్మయులను చేస్తాయి. కథ మొదటిభాగంలోదిలీప్‌కుమార్ గంగారాంగా ఆమాయికమైన భావాలతో కనపడి రెండవ భాగంలో పరిస్థితుల ప్రభావానికిలోనై ఒక బందిపోటు దొంగగామారి కనిపిస్తాడు, అతనిసోదరుడు జమునగా నటించిన నసీర్ ఖాన్ చిత్రం ఆఖరున పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా వ్యవహరించి తన అన్నను పట్టుకొనుటలో విఫలుడై పిస్తోలుతో గాయపరుస్తాడు. చిత్రము రెండవ భాగంలో బందిపోటు దొంగలకు పోలీసు శాఖకు మధ్యసాగిన పోరాటంలోదీనిలో నాయికా నాయకులుగా నటించిన దిలీప్‌కుమార్ వైజయంతీమాలలు గాయపడి మరణిస్తారు. దీనిలో కల్లాకపటం తెలియని గ్రామీణుల అత్యల్ప ఆనందం, భంగురమైన ఆత్మాభిమానాలు జమీందారు లోభపరిణామాలు సోదరుల భావ సంఘర్షణ హృదయాన్ని కదలించే సన్నివేశాలతో మనోహరమైన రంగుల దృశ్యాలతోచిత్రించబడ్డాయి. నౌషాద్ సంగీతం చిత్రానికి హాయి చేకూర్చింది. షకీల్ బదాయినీ దీనికి మాటలు పాటలు కూర్చారు. కన్హయ్యాలాల్, అన్వర్ హుస్సేన్, లీలాచిట్నీస్, బేబీనాజ్, అజా, రాంకుమార్, ఆకాశ్‌దీప్, బేబీ అరుణ, పర్వీన్ పంత్, హెలెన్ చిత్రంలో తమ పాత్రలకు న్యాయంచేకూర్చారు. ఫొటోగ్రఫీ కనువిందుగా ఉంది. ఆఖానూన్సులే, లతామంగేష్కర్, షకీల్ నేపథ్యసంగీతము హృదయంగమంగా ఉంది.

ఆంధ్రలో మహిళా పంచాయతీ

అమెరికాలో ఇందిరాగాంధి ప్రసావన

వాషింగ్‌టన్, నవం 10

శ్రీ మతి ఇందిరాగాంధి ఇక్కడ స్త్రీల నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ప్రసంగించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అందరినీ మహిళలనే ఎన్నుకొన్నన్నల్గొండ జిల్లాలోని మట్టంపల్లి మహిళా పంచాయతీసంగతి ప్రస్తావించింది. ఆ పంచాయతీ ఎన్నికలలో ఇరువర్గాల మధ్య ఏర్పడిన వివాదానికి పరిష్కార మార్గంగా అందర్నీ స్త్రీలనే ఎన్నుకోవటం జరిగిందని చెప్పింది. ఆ మహిళా పంచాయతీ సభ్యులు "అద్భుతముగా పంపాలన నిర్వహిస్తున్నారు" అన్నది శ్రీ మతి గాంధి.

భారత తృతీయ పంచవర్ష ప్రణాళిక విజయవంతం అయినట్లయితే నియంతృత్వ పద్ధతులపైప్రజలు, ప్రజాస్వామ్యం ఘనవిజయం సాధించినట్లు కాగలదని ఆమె వక్కాణించింది.

మంగళవారంనాడు జరిగిన ఈ సమావేశానికి 250 మంది ప్రముఖ అమెరికన్ మహిళా జర్నలిస్టులు హాజరైనారు. భారతదేశంలో "ప్రజాస్వామిక ప్రభుత్వం పనిచేస్తున్నది" అని శ్రీమతి ఇందిరాగాంధి ఆ సమావేశంలో నొక్కి వక్కాణించారు.

—

పశ్చిమ ఇరియన్ విముక్తి

జకార్తా, నవంబర్ 10

ఐక్యరాజ్యసమితి సహాయం లభించినా లభించకపోయినా పశ్చిమ ఇరియన్‌ను డచ్ ఆక్రమణనుండి తాము విముక్తం చేయగలమనిఇండోనీషియా అధ్యక్షుడు నేడు ప్రకటించాడు.

—...

కొమ్మనిగుంట జమీన్ ఎస